ఇండియన్ బ్యాంకు,
లిమిటెడ్.
(స్థాపితము – 1907)
హెడ్ ఆఫీసు: నార్త్‌టీచిరోడ్, మద్రాసు.
అనుమతిపొందిన మూలధనము రు. 60,00,000
జారీచేసి, వందాలుచేయబడిన మూలధనము ... రు. 48,00,000
చెల్లించిన మూలధనము ... రు. 12,80,000
రిజర్వు, చెల్లింపబడని లాభములు, యితర నిధులు రు. 21,28,200
అన్నివిధములైన బ్యాంకింగ్ వ్యాపారము చేయబడును.

Registered No. 1118

విడిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

3/5271
Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 28 ★ మదరాసు 3–3–42 మంగళవారము MADRAS, TUESDAY MARCH 3, 1942 ★ No. 327

ఉచితము

అపస్మారము, మూర్ఛ, (Epilepsy and Hysteria) లతో బాధపడువారికి ప్రపంచవిఖ్యాతి గాంచిన మా మందు ది 17-3-42 నంస్సారాదినాడు ఉచితముగా పంచిపెట్టబడును. ఒకే ఒకమోతాదుతో రోగము శాశ్వతముగ నయమగును. ఈ అపూర్వకాళమును ఉపయోగించుకొనదలచినవారిని పైన తెల్పిన తేదీలోపల రు 2/8/-లు పంపుచూ మా ఆఫీసుకు వెంటనే వ్రాయగోరెదము. ఉత్తరములు ఆంగ్లమున వ్రాయవలెను.

శుభ్ చింతక్ కార్యాలయము,
చిత్రకోట్, బస్తార్ స్టేట్

సునాయాసపజిల్సు
రిజిష్టర్డు
రాజమండ్రి

నెం. 7-వ పజిలు పోటీ

ప్రతికూల ప్రచారమును ఖండించుడు —

నిజమును తెలుసుకొని యిందు పాల్గొనుడు

గెలవండి! — మొత్తం రు. 62,100 లను — చేయండి ప్రయత్నం నేడే!!

గెలుపొందు పజిలు బహుమానాలు:– 1, 2, 3 తరగతులలో రు. 2,100 లను

గ్యారంటి ప్రత్యేక బహుమానాలు:– రు. 65, 35. రుసుమును పంపువారికి రు. 100, 50 లను

మొత్తం రు. 60,000 లను

5-3-42	తేదీలోగా	పాతమెంబర్లు	రు 60	లను	పంపుకొని	96	కూపన్లు	వ్రాసి పంపువారికి	రు. 100 లు గ్యారంటీ,
,,	,,	,,	30	,,	48	,,	,,	,, 50	,,
,,	,,	క్రొత్తమెంబర్లు	65	,,	96	,,	,,	,, 100	,,
,,	,,	,,	35	,,	48	,,	,,	,, 50	,,
6-3-42	తేదీనుండి	పంపుకొనువారికి,	రు. 60, 65	లకు	రు. 90	లును	} ఇవ్వబడును		
,,	,,	,,	రు. 30, 35	,,	,, 45	లును			

ఈ 7, 8 పజిల్సుతో గ్యారంటీ ప్రత్యేక బహుమానాలిచ్చుట ఆఖరు —

ఎందుకనగా:— ఈ సంస్థను "లిమిటెడ్" చేయబోవుచున్నాము. "లిమిటెడ్" అయిన తర్వాత యీ ప్రత్యేక గ్యారంటీ బహుమానవిధానము రద్దుచేయబడును.

7, 8 పజిల్సుకు ఒకేసారి పైరితిగా పోటీచేయువారికి ప్రైజు 1-కి రు. 12 లు అధనపు గ్యారంటీ బహుమానము కూడా యివ్వబడును.

ముగింపు తేది 14-3-42, — — ఫలితముల తేదీ 20-3-42.

బహుమానములు పంపకం:– 18-4-42 తేదీ నుండి

కూపను రుసుము, రు. 0-8-0, 3 కూపన్లు రు. 0-8-0, 7 కూపన్లు రు. 1-0-0, 3 కూపన్లకు తక్కువ పంపరాదు. జవాబులకు 0-1-3 స్టాంపు, ఫలితములకు:— రు. 0-0-9 స్టాంపులు పంపుకొనవలెను. లేనియెడల జవాబులుగాని ఫలితములు లిస్టుగాని పంపబడదు.

(కీ సాల్యూషను ముగ్గురు విద్యాధికులచేత తయారుచేయించబడును)

ఇందు పాల్గొనువారు ఇందుగల మరాను గమనించి ఒప్పుకొని పాల్గొనవలెను. కూపను పూరించవలసిన పదము లివియే.

(కూపను)

1	నా		ము	
2	నే		ము	
3	శ్వ	శు		
4	ర		డు	
5	రా			ము
6	య		ము	

కీ సాల్యూషనుకు సరిపోవు కూపను జవాబులకు
మొదటి ప్రైజు రు. 1000
ఒక పదము తప్పినచో
రెండవ ప్రైజు రు. 700
రెండు పదములు తప్పినచో
మూడవ ప్రైజు రు. 400

ఆధారములు = అన్నీ అడ్డమే!

			(శబ్దార్థచంద్రిక లోనివి)
3	అక్షరములు	(1) శ్రీ దేశోద్ధారక, కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారికి ఎల్లప్పుడు "ఇది" యుండెడిది.	నాయము = సుచటశెట్టుకొను బొట్టు నాయము = నీతి.
3	,,	(2) పిల్లలకు "దీని" యందు మేలుకలుగును.	నేయము = పాట. గేహము = ఇల్లు.
4	,,	(3) "—" ఉండు గృహములలోని కోడళ్లకు కొంత సౌఖ్యముండును.	శ్వశురుఁడు = మామ. శ్వశురులు = అత్తమామలు.
3	,,	(4) స్త్రీకి "యీతని" యందు ప్రేమ ఎక్కువ.	రణుఁడు = కొడుకు. రముఁడు = మగడు. రక్షుఁడు = వలపుకొన్నవాడు.
4	,,	(5) శ్రీ దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు చేసిన దేశసేవను విని వంతనే ప్రజల హృదయము "లిట్లుండును"	రాజితము = ప్రకాశముగ. రామకము = సంతోషముగ.
3	,,	(6) ఆంధ్రపత్రిక విఖ్యాతి శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి యొక్క 'దీని' వలన కలిగెను.	యత్నము = పాట. యశము = కీర్తి.

మరా (నిబంధనలు):—(1) పంపే రుసుమును చెక్కులద్వారా పంపగూడదు. (2) క్రాసుచేయని పోస్టలు ఆర్డరు, లేక మనియార్డరు రశీదుతో పంపవలెను. (3) జవాబులను కోరువారు 0—1—3 స్టాంపును పంపనిదే ఎవరికి జవాబు లివ్వబడవు. (4) ఫలితముల లీస్టును గోరువారు 0—0—9 స్టాంపును కూపన్లతో పంపవలెను. లేనియెడల ఫలితములలీస్టు పంపబడదు. (5) ముగింపుతేదీ, ఫలితములతేదీ, ప్రైజుల నిచ్చుతేదీ, మెంబర్లుగాని డైరెక్టర్లు గాని, 4 రుసు పొడిగించమని కోరినయెడల పొడిగించబడును. (6) ఏప్రైజులలోనైనను మార్పు లుండవు. (7) ఈసంస్థయందుగల అన్నివిషయములలోను, పజిలునందుగల అన్నివిషయములలోను ప్రైజులు, కమీషను, బోనసు, మెరిట్‌బహుమానములకు యిచ్చుటలోను ప్రూప్రైజుల్ల తీర్పువకు అభ్యర్థులందరు బాధ్యులు. పూరించిన కూపన్లు యీసంస్థ ఆఫీసునకు సకాలములో చేరనియెడల అందుకు మేము బాధ్యులముకాము. (9) ఈసంస్థకు సంబంధించిన ఏతగాయిదా అయినను రాజమండ్రి మా ఆఫీసునందే తీర్చుకోవలయును. (10) కూపన్లను పూరించడములో దిద్దుళ్లు, తుడుపు లుండగూడదు. అట్టివి అంగీకరించబడవు. (11) లాభములనుపొందు అభ్యర్థులు తగాయిదాలను పర్చగూడదు. అట్టివో లాభము లివ్వబడవు. (12) సూక్ష్మపరీక్షకు రు 1—0—0 రుసుమును పంపవలెను. లేనిచో సూక్ష్మపరీక్ష చేయబడదు. పరీక్షనే పొరపాటైనయెడల ఆరూపాయి వాపసు పంపబడును. (13) మెంబరైన ప్రతివారు మెంబరుషిప్పు 1-కి రు 1—0—0 చొప్పున ప్రతిపజిలునకు పంపవలెను. లేనిచో మెంబరుషిప్పు రద్దుచేయబడును. (14) ఈ నిబంధనలకు లోనైనవారే యిందు పాల్గొనవలెను. (15) ప్రైజులిచ్చునంతవరకు శాంతముగా నుండువారే ఇందు పాల్గొనవలెను.

గమనిక:—5-వ, పజిలు బహుమానాలు 18—3—42 తేదీనుండి వరుసనెంబరుగా పంపబడును. 6-వ, పజిలు బహుమానాలు 28—3—42 తేదీనుండి వరుసనెంబరుగా పంపబడును. 7-వ, పజిలు బహుమానాలు 8—4—42 తేదీనుండి పంపబడును.

కావలెను:—మాకు ప్రతిచోట ఏజంట్లు కావలయును. రు 10-కి రు 10 కమీషను యివ్వబడును. అట్టివారు రు 5 రుసుమును పంపి ముందు మెంబరు కావలెను. తర్వాత ఏజంటుగా చేర్చుకోబడును.

సర్టిఫికేట్లును పొందిన మెంబర్లకు సలహా

ఈప్రకటనను చూచినవెంటనే మీరు ప్రత్యేక బహుమానాలకు రుసుమును పంపుకొనేయెడల తక్షణం పంపుకొనేది లేనియెడల సర్టిఫికేట్లు 1-కి 1—0—0 చొప్పున రుసుమును 5—3—42 తేదీలోగా పంపవలెను. లేనియెడల మీ మెంబరుషిప్పులు రద్దుచేయబడును.

6 వ పజిల్‌యొక్క కీ సాల్యూషను

ఈ కీ సాల్యూషను ఈ దిగువ నుదహరించిన ముగ్గురు విద్యాధికులచేతను 22-2-42 తేదీన తయారుచేయించబడినది.

1	కా	ర్య	ము
2	శీ	ల	ము
3	నా	య	ము
4	ఘ	త	ము
5	ని	త్య	ము

1. శ్రీ ఉపన్యాసకేసరి, వక్తృత్వవిశారద, ఆంధ్రప్రవక్త, పండిత బాలవారి వీరనారాయణదేవుగారు, రాజమండ్రి.
2. శ్రీ కవిభూషణ, శతావధాని కృత్తివెంటి వెంకటసుబ్బారావుగారు, యమ్.ఏ. రాజమండ్రి.
3. శ్రీమతి కవితిలక, పులవర్తి కమలావతీదేవిగారు, గృహలక్ష్మి స్వర్ణకంకణ ప్రదాత్రి, రాజమండ్రి.

ఈ పజిల్ పోటీయందు	1 వ తరగతిలో	102 మంది	165	ప్రైజులు	గెలుపొందిరి.
	2 వ ,,	160 ,,	248	,,	,,
	3 వ ,,	220 ,,	370	,,	,,

1 వ తరగతికి	నిర్ణయింపబడిన	రు 1000 లను	165	ప్రైజులకు	పంచగా	ప్రైజు	1-కి	రు 6-1-0 లు చొ॥ వచ్చినది.
2 వ ,,	,,	రు 600 లను	248	,,	,,	,,	,,	రు 2-6-8 లు చొ॥ వచ్చినవి.
3 వ ,,	,,	రు 400 లను	370	,,	,,	,,	,,	రు 1-1-4 లు చొ॥ వచ్చినవి.

ఎక్కువమెంబర్లను ప్రోత్సహించి, చేర్పించినందుకు పురస్కారముగా ప్రూప్రైటర్లు దయతో ఈ క్రింది వారికి ఇచ్చిన బోనస్‌బహుమాన వివరములు.

1. శ్రీ శ్రీపాద కామేశ్వరరావుగారు, ద్రాక్షారామ, 3 సవరన్లు. 2. శ్రీ బి. భాస్కరాచార్యులుగారు, ఉప్పలూరు, 1 సవరను. 3. దాకారపు దశరథరామయ్యగారు, రాజమండ్రి, 1 సవరను.

ప్రత్యేక గ్యారంటీ బహుమానాలు

తూర్పుగోదావరిజిల్లా

రు 116 చొ॥న పొందినవారు.

శ్రీయుతులు,

(1) శ్రీ పాద కామేశ్వరరావుగారు, ద్రాక్షారామ, రు 1160 లు, 2. శ్రీమతి శ్రీపాద వరలక్ష్మమ్మగారు, ద్రాక్షారామ, రు 1160, 3. యనమండ్ర సోమన్నగారు, ఆలమూరు, 4. యనమండ్ర సీతమ్మగారు, ఆలమూరు, 5. బి. ఏ. నారాయణమూర్తిగారు, ఆలమూరు, 6. బి. హెచ్. సత్యవతిగారు, ఆలమూరు, 7. భాగవతి బాపన్నగారు, ద్రాక్షారామ, 8. ఆకెళ్ల పేరి పోమయాజులగారు, ద్రాక్షారామ, 9. మంజులూరి వెంకటరావుగారు, ఆలమూరు.

రు 100 చొ॥న పొందినవారు

1. కారు మూ 8 సాంబశివరావుగారు, ద్రాక్షారామ, 2. శ్రీపాద శుశీలగారు ద్రాక్షారామ, రు 145 లు 3. చిలుకూరి వెంకట సుబ్బమ్మగారు, ఏరుసుల మసాల్, 4. టి. సత్యన్నారాయణ మూర్తిగారు, రాజమండ్రి.

రు 90 లు చొ॥న పొందినవారు

1. వై. యల్. యస్. శాస్త్రిగారు, అమలాపురం, 2. నేమాని గోపాలకృష్ణమూర్తిగారు, నేదునూరు, 3. వై. యస్. రామచంద్రమూర్తిగారు, అమలాపురం 4. యం. ఆర్. చక్రపాణిగారు, రాజమండ్రి, 5. దర్భా సుబ్బారావుగారు, ద్రాక్షారామ రు 190 లు, 6. బొండపల్లి బ్రమరాంబగారు రాజమండ్రి, 7 వడ్డి వెంకటేశ్వర్లుగారు, రాజమండ్రి, 8. కొంపెల్ల కామేశ్వరిగారు, గోపాలపురం, 9. యస్. యస్. చారియర్ గారు, రాజమండ్రి, రు 180 లు, 10. దాకారపు సూర్యనారాయణగారు, రాజమండ్రి, 11. ఇంద్రగంటి వెంకటసుబ్బమ్మగారు, ద్రాక్షారామ, 12. మైలవరపు బాపనమ్మగారు, ద్రాక్షారామ, 13. దాకారపు దశరథరామయ్యగారు, రాజమండ్రి, రు 180 లు, 14. కర్రా బసిరెడ్డిగారు, పొలమూరు, 15 పత్తి వెంకటరెడ్డిగారు, పొలమూరు.

రు 58 లు చొ॥న పొందినవారు

1. సెక్కంటి జానకమ్మగారు ఆలమూరు, 2. పడగా సుబ్బమ్మగారు ఆలమూరు, 3. కొరుపూరి అప్పలస్వామిగారు ఆలమూరు, 4. ద్వీపాల భీమలింగంగారు ఆలమూరు, 5. గెడ్డం వెంకటలక్ష్మిగారు ఆలమూరు.

రు 50 లు చొ॥న పొందినవారు

1. పెద్దింటి వెంకటశాస్త్రిగారు ఆలమూరు, 2. దినవహి సీతమ్మగారు ద్రాక్షారామ, 3. వడలి సూర్యనారాయణరావుగారు యేనుగులమసాల్, 4. చింతపల్లి తమ్మయ్యగారు ఆలమూరు, 5. అల్లమరాజు సత్యవతిగారు ఆలమూరు.

రు 45 లు చొ॥న పొందినవారు

1. భద్రిరాజు గవరమ్మగారు, ద్రాక్షారామ, 2. కే. యస్. చింతామణిగారు ముమ్మిడివరం, 3. దర్భా శ్రీరామమూర్తిగారు కోటిపల్లి, 4. కారుమూరి శ్రీశైలంగారు ద్రాక్షారామ, 5. పిరాట్టి కొండయ్యగారు, రాజమండ్రి, 6. గోరుగంటు దత్తయ్య దీక్షితులుగారు దుళ్ళ, 7. కామవరపు వెంకట సూర్యనారాయణగారు ఆలమూరు, 8. చింతపల్లి తిమ్మయ్యగారు ఆలమూరు, 9. వడ్రి సూర్యనారాయణధాసు లుగారు ఆలమూరు.

రు 25 లు చొ॥న పొందినవారు.

1. దినవహి అన్నపూర్ణగారు, ద్రాక్షారామ.

రు 22.8-0 లు చొ॥న పొందినవారు

1. వి. జె సూర్యంగారు దుళ్ళ, 2. పి. బాలకృష్ణగారు, ముమ్మిడివరం.

పశ్చిమగోదావరిజిల్లా

రు 100 లు చొప్పున పొందినవారు

1. చన్నాప్రగడ సదాశివరావుగారు నర్సాపురము, రు 500 లు, 2. జి. వి. యస్. రావుశెట్టిగారు, నర్సాపురము, రు 500 లు.

రు 90 లు చొప్పున పొందినవారు

1. ఆకి రామారావుగారు, నర్సాపురము, 2. వి. వి. యల్. నరసింహమూర్తిగారు, నర్సాపురం రు 270 లు. 3. యస్. కె. వి. రామానుజాచార్యులుగారు, దుంపగడప, 4. మాగంటి చంచలరావుగారు, నర్సాపురము, 5. మెరుగుమువ్వల రామస్వామిగారు, నర్సాపురం, 6. తోట మూలాస్వామిగారు, నర్సాపురం, 7. మామిళ్లపల్లి బంగారయ్యగారు, నుండుగొలను, 8. యం. జె. బడ్డగారు, ఏలూరు, 9. పంజిళ్ళపల్లి సుబ్బారావుగారు తణుకు రు 450 లు.

రు 45 లు చొ॥న పొందినవారు

1. బల్లా కొండలరాయుడుగారు, పరిపల్లె 2. వవమాడి నారాయణగారు, నర్సాపురం, 3. భూపతి నారాయణగారు, నర్సాపురం, 4. దేవబోయిన శేషయ్యగారు, నర్సాపురం.

రు 22-8-0 లు చొ॥న పొందినవారు

1 ధార్వాడ రామశేషగిరిరావుగారు, నర్సాపురం, 2. వలవలకృష్ణమూర్తిగారు, నర్సాపురం.

రు 18 0-0 లు చొ॥న పొందినవారు

1. ఆమారి భీమారావుగారు, నారాయణపురం, 2 ఎ. వి. చలపతిరావుగారు, నారాయణపురం.

కృష్ణాజిల్లా

రు 90 లు చొ॥న పొందినవారు.

1. కొండా సచ్చిదానందరాజుగారు, మచిలీపట్నం, 2. వేమూరంటి వాసుదేవరావుగారు, అవనిగడ్డ, 3. భాగవతుల సుబ్బరామయ్యగారు, బెజవాడ రు 270 లు.

గుంటూరు జిల్లా

రు 90 లు చొప్పున పొందినవారు.

1. బి. నాగభూషణరావుగారు, సత్తెనపల్లి, రు 270 లు. 2. ఆలపాటి కోటయ్యశెట్టిగారు, నేటపాలెం.

రు 45 లు చొప్పున పొందినవారు

1. డా॥ బినుకొండ వెంకటరంగాచార్యులుగారు, నర్సారావుపేట.

రు 22-8-0 చొప్పున పొందినవారు

1. పి. వి. సుబ్రహ్మణ్యంగారు, బాపట్ల

రు 18 లు చొప్పున పొందినవారు

1. యనమండ్ర వెంకటసుబ్బారావుగారు గంగవరం.

నెల్లూరు జిల్లా

రు 116 లు చొప్పున పొందినవారు.

1. వై. వి. యస్. నాయుడుగారు నాయుడుపేట, రు 1160 లు, 2. షేక్ రంతుసాహేబుగారు, నాయుడుపేట.

రు 90 లు చొ॥న పొందినవారు

1 జి. రామసుబ్రహ్మణ్యంగారు, చేనిగుంట, రు 900 లు 2 చుండూరు మునిరత్నంశెట్టిగారు, నాయుడుపేట, 3. చుండూరు కేశవులుశెట్టిగారు, నాయుడుపేట, 4 చుండూరు సుబ్రహ్మణ్య శెట్టిగారు, నాయుడుపేట, 5. చేవూరు రామకృష్ణయ్యగారు, నాయుడుపేట, 6. వాకచర్ల నరసయ్యగారు, నాయుడుపేట, 7. మచ్చా గోవిందయ్యగారు, నాయుడుపేట, 8. ఎ. పి. యమ్. పొన్నుస్వామినాటారుగారు, నాయుడుపేట, రు 360 లు 9. గాదిరెడ్డి వరదరాజులునాయుడుగారు, నాయుడుపేట, రు 180 లు 10 టి. వెంకటస్వామిగారు, నాయుడుపేట, రు 180 లు 11. శేషం శ్రీనివాసులునాయుడుగారు, నాయుడుపేట, రు 185 లు 12. గాలి శేషయ్యపంతులుగారు, నాయుడుపేట, 13. ఐతా చంద్రశేఖరంశెట్టిగారు, నాయుడుపేట, 14. పి. శంకరయ్యగారు, నాయుడుపేట, రు 180 లు, 15 దోణాదుల సిద్ధయ్యశెట్టిగారు, నాయుడుపేట, 16. యం. వెంకటసుబ్బయ్యనాయుడుగారు, నాయుడుపేట, రు 180 లు.

45 రూపాయలు చొప్పున పొందినవారు

1. యెల్లూరి నారాయణశ్రేష్ఠిగారు, కావలి.

29 రూపాయలు చొప్పున పొందినవారు.

1. తిక్కవరపు వెంకటరమణారెడ్డిగారు, లేబూరు.

18 రూపాయలు చొప్పున పొందినవారు.

1 వై. వి. సత్యశేష రెడ్డిగారు, నెల్లూరు.

చిత్తూరు జిల్లా

100 రూపాయలు చొప్పున పొందినవారు.

1. బి. జాకబ్‌గారు, సూరయ్యగారిపల్లె.

రు 90 చొ॥ పొందినవారు

1. చుండూరు రామమునుస్వామిగారు, కాళహస్తి, 2. ముచ్చెలి వెంకటసుబ్బయ్య

(రెండవ పేజి చూడుడు)

గంటల పంచాంగం

శ్రీ వృష సం॥ ఫాల్గున బ॥ద్వితీయ 1942 సం॥ మార్చి 4 బుధవారం

బ॥ ద్వి తె 4 13 ఉత్తర రా 7-43 వర్జ్యం తె 8-55 మొ 5-28 కు.

బ॥ తృతీయ మార్చి 5 గురువారం

బ॥ తృ రా 2 42 హ రా 7-5 వర్జ్యం రా 2-46 మొ 4-18 కు.

ఆంధ్రపత్రిక
1942 సం॥ మార్చి 3-వ తేది
మంగళవారము

వేవలు పునరాగమనము

సర్ ఆర్చిబాల్డు వేవలుగారు, భారత సర్వసేనాని పదవిని పునః స్వీకరించినటుల ప్రభుత్వ ప్రకటన వెలువడినది. పసిఫిక్ పడమటి రంగములలో మిత్రమండలి సైన్యములకు యేర్పరుపబడిన ప్రత్యేక నాయకత్వపు ఏర్పాటులు దీనితో ముగిసినవి. అంతమాత్రమున జావాయందు జపాను పురోగమనమును నిరోధించు ప్రయత్నములు ముగిసెనని తలంపరాదు. సింగపూరు శత్రువశ మగుటతో, ఆ రంగమున మిత్రమండలిస్థితి దుర్బలమై పోయినది. సుమత్రా దక్షిణప్రాంతమును, బాలీద్వీపమును గూడ శత్రులు స్వాధీనపరచుకొనుటతో నచటి స్థితి క్లిష్టమైనది. ఆ ప్రాంతములనుండి జావాపైగూడ శత్రులు ప్రారంభించిన దాడివలన, ఇపు డది మరింత క్లిష్టమైనది. ఐనను జావాయందు మిత్రమండలి సైన్యములు, తుదివరకును శత్రుల ప్రతిఘటించు నను విషయమున నెట్టి సందియమును లేదు. కాని ఇక ముందుమిత్రమండలికి సైన్యములను జావాకు పంపుటకంటె తరువాతి రంగములయందు కేంద్రీకరించుట వివేకమను నభిప్రాయముతోనే బ్రిటిషు ప్రభుత్వము, జావాద్వీపమున శత్రుల నిరోధించు కార్యమును డచ్చిసేనానులకు అప్పగించి వేవలుసేనానిని తిరిగి భారతదేశమునకు నియమించినటులున్నది.

జపాను వ్యూహముల గురించి, పసిఫిక్ పడమటి రంగములయందు స్వానుభవమున దెలిసికొని యున్న వేవలుసేనాని రాకవలన, భారత రక్షణసన్నాహములు, మరింత కట్టుదిట్టములతో జరుగునని నమ్మవచ్చును. జపాను డచ్చి యిండియా దీవుల ముగించినపిదప ఆస్ట్రేలియా వైపు జనుటకు బదులు, తన దృష్టిని భారతదేశము వైపునకే మరల్చినను ఆశ్చర్య ముండదు. అందుచే, వేవలుసేనానివంటి అనుభవజ్ఞు డీరంగమునం దుండుట అవసరము. ఆతని కీదేశమునసే జెతినిండ పని యుండును. దీనికితోడు బర్మారక్షణను గూడ, భారతసేనానికి అప్పగించుచో, ఆతనిపై కార్యభారము అధిక మగునను విషయమును బ్రిటిషు ప్రభుత్వమువా రాలోచింపవలసి యున్నది. కొన్నిరోజులక్రింద, పసిఫిక్ రంగములకు ప్రత్యేక సేనానాయకత్వము యేర్పరుపబడినపుడు, బర్మా రంగము చాంగ్ కై షేక్ సేనానికి అప్పగింపబడెను. నేటికిని చేలకొలది చైనాసైన్యములు ఉత్తర బర్మా సరిహద్దులయందు కేంద్రీకరింపబడి యున్నవి. అందుచే, బర్మారంగపు నాయకత్వమును మార్చుటకు బదులు, మొదటి ఏర్పాటునే కొనసాగించు టుచితము గాదా? బర్మా రక్షణభారమును చైనాసైన్యములు వహించునో, భారతీయ సైన్యములను, సుదీర్ఘ మగు హిందూదేశపు కోస్తాను సంరక్షణ కెక్కువగ నుపయోగించుకొనుటకు వీలగునుగదా!

వేవలుసేనానిని భారతదేశమునకు మార్చుటతోబాటు, ఆస్ట్రేలియా న్యూజిలాండు దేశముల రక్షణకు గూడ ఇపుడు ప్రత్యేక మగు యేర్పాటులు నిశ్చయింపబడినటుల వార్తలు దెలుపుచున్నవి. ఆంగ్ల—అమెరికా ప్రభుత్వములు వానిని అంగీకరించిన పిదప అవి అమలులోనికి వచ్చును. ఆ యేర్పాటుల వివరములు రహస్యముగ నుంచబడెను. కాని ఒకటిమాత్రము స్పష్టము. ఆస్ట్రేలియా న్యూజిలాండు దేశముల రక్షణభారమును ఇకమీద అమెరికాప్రభుత్వమే అధికతరముగ భరింపవలసియుండును. ఆస్ట్రేలియాకు సహాయ మంపుటకు పసిఫిక్ సముద్ర మార్గమున అమెరికాకు గల అవకాశములు, అట్లాంటిక్ మార్గమున ఆంగ్లదేశమునకు లేవు. ఆస్ట్రేలియా, న్యూజిలాండు దేశముల రక్షణకు ఇపుడు ముఖ్యముగ కావలసినది ఆయుధసామగ్రి, విమానములు. వీనిని సమృద్ధిగ సప్లై చేయనియెడల, ఆస్ట్రేలియా శత్రువుల ప్రతిఘటింపగల్గుట దుస్సాధ్య మని, అమెరికా యందలి ఆస్ట్రేలియను రాయబారి స్పష్టముగ వెల్లడించెను. బ్రిటను - అమెరికా దేశములకు గూడ ఈ విషయము దెలియనిది గాదు. భారతదేశపుపరిస్థితులు, ఆస్ట్రేలియా స్థితికంటె భిన్నముగ లేవు. అందుచే, ఈ ప్రాంతముల రక్షణకు అవసరమగు విమానబలములను, ఆయుధ సామగ్రిని సప్లయి చేయుటకు, అమెరికా - బ్రిటిషు ప్రభుత్వములు ఏమాత్రమును అలస్య మొనర్పవని ఆశింపవలసియున్నది.

ఆహారధాన్యముల ఏర్పాటులు

భారత వ్యవసాయక సలహాసంఘమువారి దేశమున ఆయాప్రాంతములలో ఆహారధాన్యముల ఉత్పత్తిని హెచ్చించుటకు గావించిన సూచనలను, రాష్ట్రీయ ప్రభుత్వములు నిరాలస్యముగ, అమలు జరుపవలసియున్నది. చెన్నరాష్ట్ర ప్రభుత్వము వ్యాపారిదివరకే ఈ విషయమును ఆలోచించి, బంజరు భూములను ప్రజలు పన్ను లేకుండ సాగు చేసుకొనవచ్చునని ప్రకటించిరి. కాని క్రొత్తగా సాగులోనికి వచ్చు బంజరు భూములవలన ఉత్పత్తి యెక్కువ హెచ్చునని ఆశపెట్టుకొనరాదు. దానికితోడు, సాధ్యమగునంతవరకు నీటిపారుదల సౌకర్యమును హెచ్చింపవలెననియు, జలాశయముల మరమ్మతులు చేయింపవలెననియు, రైతులకు మేలురకపు విత్తనముల సగము ధరలకు విక్రయించవలెననియు, సేద్యపుఖర్చులకు తాత్కాలికముగ ఋణములొసగవలెననియు గూడ, వ్యవసాయ సలహాసంఘమువారి పురుడు సూచించిరి. చెన్నప్రభుత్వము వారీవిధ్ధతులలో ప్రజలకు తోడ్పడుటతో పరిపంట హెచ్చించుట కీరాష్ట్రమున చాల అవకాశము గలదు. వీని అన్నిటికంటెను ముఖ్యముగ, ఆహారధాన్యములకు, ప్రస్తుత స్థితిలో, తగినంత ఆకర్షక మగు ధరలు లభించునటుల జూడవలెను. వేర్వేరుజిల్లాలయందు ప్రజలకు కావలసిన ధాన్యముల పరిమాణమును గురించి అంచనాలను తయారుచేసి, అందుకు తగిన సరకును అచట నిలువజేయు బాధ్యతనుగూడ అధికారులే వహింపవలసియున్నది.

వ్యాఖ్యలు-విమర్శలు

—(*)—

కాంగ్రెసు తప్పితే దేశంలో ముస్లిం ప్రజాబాహుళ్యం తరఫున మాట్లాడగలిగిన వారు ముస్లింమంత్రులే అనడానికి సందేహం లేదు. కాంగ్రెసుమంత్రులవలె వీరు తమ పదవులు త్యజించకపోయినప్పటికీ ప్రజాప్రతినిధిమంత్రులుగా వీరి అభిప్రాయాలకు తగినంత విలువ యివ్వవలసే వుంటుంది అందుచేత అజాద్ ముస్లిం మహాసభలో పాల్గొన్న బెంగాలు ప్రధానమంత్రి ఫజులుల్ హక్కూ, సింధుప్రధాని అల్లాబక్షుగార్లు నేడు చేసిన ప్రకటన చాలా ప్రధానమైనదని అంగీకరించాలి.

* * *

ముస్లిం జనసామాన్యంయొక్క హృదయం సౌష్టవంగా వున్నప్పటికీ, కొంతకాలంగా ముస్లిం నాయకత్వం ప్రజాశయ ప్రతికూల చేతుల్లో చిక్కి కేళాన్నంతా చీకాకుపరిచినమాట యథార్థం. ముఖ్యంగా కాంగ్రెసు రాష్ట్రపరిపాలనాధికారం వహించిన మెదట జిన్నాసాహేబుగారు పాకిస్తాన గుణ్ణాన్నెక్కి పట్టపగ్గాలు లేకుండా దౌడుతీయసాగారు. ముస్లింలీగు జెండా చేపట్టి జిన్నా సాహేబుగారు చేసే ఆందోళనను బ్రిటిషు ప్రభుత్వం తన కనుకూలమైనంతవరకు సంపూర్ణంగా వుపయోగించుకుంటూ వచ్చింది.

* * *

స్వార్థపరత్వమూ, సంకుచితతత్వమూ ఏటిరెంటికీ లోబడ్డ బ్రిటిషుప్రభుత్వం ముస్లిం లీగును ప్రత్యక్షంగానూ పరోక్షంగా నూ ప్రోత్సహించ సాగింది. ఎమెరీగారికీ జిన్నాగారికీ వింత బాంధవ్యం ఏర్పడింది. ఇప్పు డిప్పుడే ముస్లింనాయకులతో బాటు బ్రిటిషు రాజ్యాంగపక్షాలు కూడా జిన్నాగారిని నమ్ముకుంటే తమ పని సున్నా అని గ్రహించగలుగుతున్నారు.

అందుకే లండన్ 'టైమున్స్' పత్రిక మార్షల్ ఛాంగ్ కైషేకుగారి అభిప్రాయాల పైన ముస్లింలీగు నాయకుడు చేసినప్రకటనను విమర్శించింది.

* * *

అజాద్ ముస్లిం మహాసభపక్షాన హక్కు, అల్లాబక్షుగార్లు చేసిన ప్రకటన జిన్నా సాహేబుగారి రింతవరకు ఆడుతూ వచ్చిన నాటకంయావత్తూ బూటకమని నిరూపణ చేసింది. భారతీయ లందరితోబాటు ముసల్మానులు కూడా దేశస్వాతంత్ర్యాన్ని కాంక్షిస్తున్నారనీ, హిందూ ముస్లిం విభేదా లనే నెపంమీద బ్రిటిషువారు భారత స్వాతంత్ర్యాన్ని నిరాకరించటానికి వీలులేదనీ ఈ నాయకు లిద్దరూ స్పష్టంగా ప్రకటించారు. పంజాబు ప్రధాని సర్ సికందర్‌గారు సైతం పాకిస్తాన విధానం ఈ వరకే పనికిరాదన్నారు.

* * *

ఇంతటితోనైనా బ్రిటిషు ప్రభుత్వం జిన్నాగారి బుజం తట్టడం మాని భారత ప్రజాశయాన్ని తృప్తిపరుస్తుందనుకోవచ్చా? జపానును నిరోధించాలి అంటే జావా ద్వీపవాసులకూ, భారతీయులకూ రాజకీయ స్వాతంత్ర్యం యివ్వటం అవసరమని ఆస్ట్రేలియా ప్రేక్షకయూనియను అధికారి టి రైటుగారు వాక్రుచ్చారు. భారత రాజకీయ స్వాతంత్ర్యాన్ని గురించి చర్చిల్ మంత్రి కామన్స్ సభలో చేయబోయేప్రకటన కింకా కరచరణాలే ర్పరచలేదట. ఈసందిగ్ధ తరుణంలో భారత ప్రజల సహకారం ఆశించినట్లయితే, 'డెయిలీ హెరాల్డు' వ్రాసినట్టు బ్రిటిషు ప్రభుత్వం చేరమాడే పద్ధతిని వదలిపెట్టి పెద్ద మనస్సుతో భారతస్వాతంత్ర్యాన్ని అంగీకరించాలి.

* * *

యుద్ధపరిస్థితివల్ల మదరాసునుంచి గ్రామాంతరాలకు వెళ్లిపొయ్యే ప్రజల సౌకర్యార్థం అవసరమైతే ప్రత్యేకంగా ఆదనపు రైళ్లు నడిపించటానికి రైల్వే అధికారులు అంగీకరించినట్లు ప్రభుత్వంవారు తెలియజేస్తున్నారు. రైల్వేవారు ఇందుకు అంగీకరించడం బాగానే వున్నది. గాని 'ఆవసరమైతే' అని మరతో వాటి విధించారు. ఈ 'ఐతే' లవల్ల ప్రమాదం చాలా వుంటుంది.

* * *

ప్రస్తుతం మదరాసు నించి వెళ్లే బండ్లల్లో పతిరోజూ తొక్కిడిగానే వుంటున్నది ప్రగతి పూట ప్రయాణం చేసేవారికంటె రాత్రులు దూరప్రయాణం చేయవలసినవారి అవస్థ చెప్పతరం కాకుండావుంది. మదరాసునుంచి వెళ్లేబండ్లే కాకుండా, బర్మానుంచి వచ్చే దక్షిణ దేశస్థులు కలకత్తామీదుగా మద్రాసుకు రావలసివుండటంచేత మద్రాసుకు వచ్చేబండ్లకు కూడా తాకిడి జాస్తి అయింది దీనికితోడు ఈసెలవారంభించి లోకల్ బండ్లు చాలావరకు రద్దుచేయడంచాత ప్రయాణీకులకు పాసింజరు మెయిలుబండ్లే శరణ్యమైనవి.

* * *

ఒక్కొకబండికి నిర్ణీత సంఖ్యకంటె మూడు నాలుగు రెట్లు అధికంగా ప్రజలను ఎక్కించినప్పుడు వారుపడే యిక్కట్లేగంగా వుంటవో అధికారులూహించుకోవచ్చు అంగుచేత, "ఎప్పుడో అవసరం కలిగితే చేస్తాం" అని గాయ పిస్తూ హుర్రోక్ ఇప్పటికంటే ఒకటి రెండు స్పెషల్ బండ్లు నడిపించి రైల్వేవారు ప్రజలకు వొత్తిడి తగ్గిస్తారని నమ్ముతున్నాం. అదినుంచే ఈ ఏర్పాట్లు చేయడంవల్ల ముందు ముందు ఎక్కువ స్పెషల్స్ వేయవలసిన అవసరంకూడా తప్పుతుంది.

* * *

బ్రాహ్మణేతరులకు రావలసింది యిస్తానన్నట్టయితే తాను రాజగోపాలాచారిగారితో చేయి కలపటానికి అభ్యంతరం లేదన్నాడు పెరియార్ రామస్వామినాయకర్ మన్నారు గుడిలో మాట్లాడుతూ ఆయనేమి యివ్వాలో తానేమి పుచ్చుకోవాలో పెరియార్ వివరించలేదు ఐనా, ఇచ్చేదవరు? పుచ్చుకునేదవరు? కాంగ్రెసులో వుండే బ్రాహ్మణేతరులు బ్రాహ్మణేతరులు కారా? తాము కూడా వచ్చి కాంగ్రెసులో చేరతానంటే కాదన్నవా రెవరు?

భారతదేశము విషయమై బ్రిటిష్‌ప్రభుత్వ విధానము

చర్చిలు ప్రకటన తయారుచేయుచుండుట

మంత్రివర్గమునందలి ప్రముఖులతో సమాలోచనలు

నిర్ణయములు జరుగుట కింకా కొన్నాళ్లుపట్టును

లండన్, మార్చి 1:—

ఇండియాలో బ్రిటిషుప్రభుత్వము వారవలంబించు విధానమువిషయమై చర్చిలుగారును, మంత్రివర్గమునందలి ప్రముఖులను గతశని, ఆదివారములలో నొకప్రకటన తయారు చేయ సమాలోచనలు సల్పిరి. ఈ ప్రకటనమును చర్చిలుగారు త్వరలో పార్లమెంటునందు గావింపనున్నాడు. సమస్య చాల క్లిష్టమైనదగుటచేత అంత్య నిర్ణయములు జరుగుట కింకా కొన్నాళ్లుపట్టును. ఐనను, కష్టములను తొలగించుటకు సాధనభూతములను సూచనలను వారు గావింతురని తలపబడుచున్నది.

అట్లాంటికుఛార్టరు భారతదేశమునకు అనువర్తించునట్లు చేయుట

లండన్, మార్చి 2:—

భారతదేశమునకు స్వపరిపాలన (హోంరూలు) మెంసంగ వీలగుటకుగాను భారతదేశ నాయకులు తమతమజాతి, మత విభేదములు తొలగించుకొనునట్టి ఒక్క ప్రణాళికనుతయారు చేసినంపవలెనని బ్రిటిష్‌ప్రభుత్వమువారు హిందూ మహమ్మదీయ నాయకులను కోరియున్నారని లండన్ 'స్టార్' పత్రిక వాషింగ్టన్ విలేఖరి వ్రాయుచున్నాడు. భారతదేశమునకు స్వపరిపాలనము వెంటనే యివ్వవలెనా లేక యుద్ధసమయమున భారతదేశము చేసిన సేవకు ప్రతిఫలముగా యుద్ధానంతరమెసంగవలెనా అను విషయమై మంత్రివర్గములో అభిప్రాయభేదము కలదని విలేఖరి తెలుపుచున్నాడు. అట్లాంటిక్ చార్టరు, పసిఫిక్ ప్రాంతము నందలి ప్రజలందరికిని భారతదేశముతో సహా నందరికిని, వర్తించునని రూజువెల్టుగావించి యుండిన ప్రకటనకు బ్రిటిషుప్రభుత్వ నిర్ణయము అనుబంధముగా నుండును.

(యు. ప్రె.)

నెహ్రూ రక్షణ మంత్రి, సప్రూ రాజవ్రతినిధి

న్యూ స్టేట్సుమెను వ్యాఖ్య

లండన్, మార్చి 2:—

న్యూస్టేట్సుమెను పత్రిక యిట్లు వ్రాయుచున్నది:—

శత్రువు నెదిరించి తీవ్రముగా పోరాడి విజయము పొందుట స్వతంత్రదేశమునకే సాధ్యమగును. కావున యిట్టి స్వతంత్రప్రజల నేకముచేసి యుద్ధమునకై ఆయత్తము చేయుటకుగాను సర్వతోముఖప్రజ్ఞకలవాడును, పౌరుషశాలియునగు పండిత జవహర్లాల్ నెహ్రూగారిని దేశరక్షణశాఖ మంత్రి చేయవలెను. కాంగ్రెస్‌పార్టీకి నెందని మహమ్మదీయనాయకుడు సర్. సికందర్‌హయాత్ ఖానుగారు ప్రధానిగా నుండవలెను. ఎడ్వర్డు థామ్సన్‌గారు సూచించియుండినట్లు సర్ తేజబహద్దూర్ సప్రూగారు రాజప్రతినిధిగా నుండవలెను. బ్రిటను భారతదేశమున కొంసంగ దలచుచున్న స్వాతంత్ర్యము నిజమైనదా కాదా యను విషయమును యిట్టి ప్రమాణములను బట్టి భారతీయులు నిర్ణయించుకొందురు. ఇంతియగాక, సేనలో చేరుటకు భారతీయులందరికిని అవకాశముండవలెను. భారతదేశములో ఒక దేశరక్షణ సేనను (హోంగార్డు) గూడ యేర్పరుపవలెను. దీని అంగనిర్మాణమును మేజర్ లింట్రింగ్ హోమువంటి అనుభవజ్ఞుడు, విశాలదృష్టికలవాడు తయారుచేయవలెను.

ఇండియా కార్యాలయమును రద్దుచేసి ఈ కార్యాలయ వ్యవహారములను డొమినియన్సు ఆఫీసుకు (అధినివేశ కార్యాలయము) మార్చవలెను. ఇండియా కార్యాలయముపోగా మిగిలినదానిని విదేశాంగ కార్యాలయమునకు మార్చవలెను. భారతీయులు అతిరాజ్యములను ప్రతిఘటించి పోరుటకు ప్రోత్సాహము కల్పించుటకుగాను ఇండియాప్రభుత్వమునందలి ఆర్థికశాఖ, దేశరక్షణశాఖ, దేశాంగశాఖ భారతీయుల హస్తగతము చేయవలెను.

వెంటనేచర్య అవసరము

డెయిలీహెరాల్డు వ్యాఖ్య

భారతదేశమునకు సంబంధించిన విషయమై డెయిలీహెరాల్డు పత్రిక యిట్లు వ్రాయుచున్నది:—

ప్రభుత్వనిర్ణయము విషయమై సర్ స్టాఫర్డు క్రిప్సుగారు గావించియుండిన ప్రకటనము నాధారము చేసుకొని ఇండియా విషయమై త్వరలో పార్లమెంటునందు చర్చ జరుగనున్నది. యుద్ధము ప్రారంభమైన తరువాత యింతగొప్ప నిర్ణయమును ప్రభుత్వము వారెప్పుడు గావించియుండలేదు. భారతదేశ సమస్య పరిష్కారమునకై ఏదో చేయవలెనని పత్రివారు అంగీకరించుచునే యున్నారు. తమకు రాజకీయ స్వాతంత్ర్యము కావలెనని భారతీయులు కోరుచున్న కోర్కెలను అంగీకరించుట కేదేని చేయవలెనని ప్రతివారు గ్రహించుచున్నారు. ఈ దేశమునందలి బ్రిటిషువారు మాత్రమే యిట్లు తలచుటలేదు. ఇట్టి అవసరమును భారతదేశమునందు నివసించు బ్రిటిషువారు సైతము గ్రహించుచున్నారు. కర్నల్ బ్లింపు మహస్తత్వమే వీరినందరి నావేశించినదని తలచుట పొరబాటు. వెంటనే సంస్కరణ లవసరమని బ్రిటిషువారిలో నసేకులు తలచుటకుకారణం భారతదేశమునకు జపానుభయము చాలా సన్నిహితమగుటయేయని మనమంగీకరింపక తప్పదు. భారతదేశమునకు జపానుభయ మంత ఎక్కువగా లేనిచో సంస్కరణ లిప్పుడే అవసరములేదని వారు వాదించుచుందురు. ఐనను, స్వార్థపరులగు నీకొలదిమందియొక్క హ్రస్వదృష్టికి భారతదేశ నాయకులు ప్రస్తుత సమయమున మనలనెత్తిపొడువరు. ఎదురుకనగా రాజకీయ విభేదముల నెంత త్వరగా తొలగించిన భారతదేశమునకంత క్షేమమని వారు గూడ గ్రహించుచున్నారు. బ్రిటిష్ ప్రభుత్వ సూచనలు చాల అల్పములగున్నప్పుడు మాత్రమే, మన ప్రభుత్వమువారు దేశరాయడు వైఖరితో నీ సమస్యను పరిష్కరింప చూచుకొన్నప్పుడు మాత్రమే మన సద్భావమును భారతీయులు శంకింతురు."

జిన్నా వైఖరి వలని ఉపద్రవము

లండను టైమ్సు హెచ్చరిక

లండను, మార్చి 2:—

జిన్నావైఖరి వలన కలుగనున్న ఉపద్రవమును టైమ్సుపత్రికస్పష్టముచేయుచున్నది జిన్నావైఖరి విషయమై ప్రస్తావించిన బ్రిటిషుపత్రిక యిదియొక్కటియే. భారతదేశము నందలి విభేదములవలన భారత సమస్య మరింత క్లిష్టమగుచున్నది. భారత రాజకీయాశయముల యెడల సానుభూతి చూపుచు మార్షల్ చాంగ్‌కైషేకుగారుగావించిన సందేశమునకు ముస్లిమ్‌లీగు అధ్యక్షుడు అసమ్మతి దెలుపుటవలన ఈవిభేదములు మరల ప్రత్యక్షమగుచున్నవి అని పత్రిక వ్రాయుచున్నది.

సర విజయరాగారికి సర స్టాఫర్డు క్రిప్సు హామీ

చెన్నపురి, మార్చి 3:—

ఆంధ్రమహాసభాధ్యక్షులు సర్ విజయరాగారు సర్ స్టాఫర్డు క్రిప్సుగారి కిచ్చిన తంతివార్తకు ప్రత్యుత్తర మీ క్రింది విధముగ వచ్చెను:—

ఈ దేశమునకును ఇండియాకును సంబంధించిన సమస్యలను పరిష్కరించుటకు నేను నాచేతనైనంతవరకు పనిచేసెదను.

మీరును, నా భారతీయ మిత్రులందరును భారతదేశములోని వివిధపక్షములకు వగ్గనులకు తృప్తికరముగనుండు సమాధానమార్గమును జేకుటకో తోడ్పడెదరని నేను విశ్వసించెదను (అ ప్రె)

సర్ ఆర్చిబాల్డు వావెలు ఇండియా - బర్మా సర్వసేనాని

నైరృతి పసిఫిక్ నాయకత్వం రద్దు

జావాలో సమష్టిసైన్యాధిపత్యము డచ్చివారు వహించిరి

లండను, మార్చి 3:—

డచ్చి ఈస్టు ఇండీసులోని సమష్టిబలముల నాయకత్వమును డచ్చివారు వహించినారు. వేవెలుసేనాని ఇండియానాయకత్వమును మరల వహించుచున్నాడు.

అధికార ప్రకటన

10 డౌనింగుస్ట్రీటులోని ఈ క్రింది అధికార ప్రకటన చేయబడినది:—

"నెదర్లాండ్సు ఈస్టుఇండీసునాయకత్వం:- మలయానష్టమై, సుమాత్రాలోనికి జపానీయులు చొరబడుటవల్ల బర్మాకు, నెదర్లాండ్సు ఈస్టుఇండీసుకుసంబంధంపోయింది ఈసందర్భములలో, డచ్చి ఈస్టుఇండీసులోనున్న యునైటెడుదేశముల మెట్టసముద్ర ఆకాశబలముల నాయకత్వమును డచ్చివారు వహించవలెనని నిర్ణయింపబడినది. యునైటెడు దేశములవారికి ఇర్వుగల సహాయ మంతా ఇచ్చుచుందురు. రాజుగారి అనుమతి మీద వేవెలుసేనాని మరల ఇండియా సర్వసేనాని పదవిని వహించును. బర్మాలో యుద్ధం నడిపించుటకైనాతో సన్నిహిత సహకారమెలర్పుట అతని బాధ్యతలలో చేరియున్నవి. జపానుపై జరుపుచున్న యుద్ధతంత్ర సమన్వయము గురించిన ఇప్పటి ఏర్పాట్లలో మార్పు ఉండదు."

మార్పుకారణములు

లండను, మార్చి 3:—

ఒక మిలిటరీ విలేఖరి ఇట్లు వ్రాయుచున్నాడు:—

జావాలోని ఏబిడిఏ ప్రధానస్థానమును రద్దుచేయు నిర్ణయం ఆకస్మికంగా జరగలేదు. ఇప్పటి సందర్భములలో అది సర్వసాధారణమైన చర్య.

జపానువారు అతి త్వరితంగా ముందుకు సాగుట, ముఖ్యంగా సింగపూరును, సుమాత్రాను పట్టుకొనుటవల్ల, వేవెలుసేనానిని నైరృతిపసిఫిక్‌లో సర్వసాధారణుగా నియమించిన కొద్దికాలంలోనే పరిస్థితి అమాంతం మారిపోయినదని స్పష్టమగుచున్నది. వేవెలుసేనాని నాయకత్వము వహించినప్పుడు యునైటెడు దేశములు బలుల విజృంభణ హెచ్చుటకు జావా దూకుడు పీలుగానుండవని ఆశించినారు ఇప్పుడు అట్లుగాక, నైరృతి పసిఫిక్‌లో ఆదే యునైటెడు దేశముల కడపటి దుర్గమైపోయింది. ఇప్పుడు జావా తనకొరకే, తన స్వతంత్రతకుగా పోరాడుచున్నది. సమష్టి తంత్రంలో ఒకభాగంగా పోరాడుటలేదు. అందువల్ల, ఆలంకరణను అంత సమగ్రంగా, నేర్పుగా ఏర్పాటుచేసిన డచ్చివారు తమకే సైన్యనాయకత్వముండవలెనని కోరుట సబబు. ఆహక్కు వారికున్నది.

బర్మా యిప్పుడు మరల ఇండియా సైన్యాధికారవర్గం క్రిందికి వచ్చినది కాబట్టి జావాకాకుండా, యునైటెడు దేశముల ఆదీనంలో ఫిలిప్పయిన్సులో మెకార్థరు సేనాని అద్భుతంగా నిలుపుకొనుచున్న కొద్ది భాగము నూ, డార్విను ఒక్కటే ముఖ్యస్థలంగా ఉన్న ఉత్తర ఆస్ట్రేలియాలోని స్వల్పభాగమూ గా మాత్రమే ఇంకా మిగిలియున్నవి.

ఈ కారణంవల్ల ఉపనాయకుడైన బ్రెటు సేనానితోను నెదర్లాండ్సు ఈస్టు యిండీసు గవర్నరుతో సంప్రదించిన మీదట ఏబిడిఏ ప్రధానస్థానమును రద్దుజేయుటకు వేవెలుసేనాని అంగీకరించెను.

జావాకు సహాయము

దీనినిబట్టి, జావాలో ప్రతిఘటన మానివేసినట్లు గాని సాధ్యమైన సమస్తసహాయమును డచ్చివారికి యునైటెడు దేశములు చేయవని గాని అర్థంకాదనీ నొక్కి చెప్పవలసియున్నది. జపానువారికి ఎక్కువగా నష్టములు కలిగించు విధంగా బలములను నిలుపుటపైనను, ఇతకంటె ముఖ్యమైన ఆయుధపుపట్లలో తర్వాత అతిజరూరుగా కావలసిన సహాయ బలములను జావాలో చేర్చు అవసరంలేకుండుటపైనను, యునైటెడు దేశములు డచ్చివారికి ఎంతసహాయం పంపగలిగేది ఆధారపడియుండును. ఇప్పుడు జావాలో ఉంచిన బ్రిటిషుబలములను నడిపించుటకు బ్రిటిషు సైన్య, నౌకా, విమాన నాయకులు జావాలో ఉన్నారు. బ్రిటిషు బలములుడచ్చివేనానిలెఫ్టినెంట్ సైన్యంతో కలసియుద్ధం చేయుచునేయుండును పైగా వేవెలుసేనాని ఇండియాకు తిరిగివచ్చినంత మాత్రాన, పసిఫిక్‌లో అధికార సమన్వయం గురించి చేసినఏర్పాట్లు మారినవని అర్థంచేసుకొనగూడదు.

శత్రువు ఇండియాపైకి రావచ్చును

డచ్చివారు ఏవిధంగానైతే మిత్రమండలి బలసహాయముతో జావారక్షణపై కేంద్రీకరించుచున్నారో, ఆదేవిధంగా వేవెలుసేనాని ఇండియా రక్షణ సన్నాహం జరిపించును. జపానీయులు ఆస్ట్రేలియాపైదండెత్తకుండా, నౌకలతో కలసి బ్రహ్మాండమైన కత్తెర వ్యూహం సాగించుటకుగాను ఇండియాపై సర్వాంగబల సమన్వితంగా ఇండియాపైదండెత్తుటమాత్రమే యత్నించవచ్చునని ఇంతకుముందే ఊహించబడినది. తక్షణమాత్రం వేవెలుసేనాని బర్మావిషయం గమనించును. అతడు మార్షలు చాంగ్‌కైషేక్ కలిసి, వ్యవహారాలు నడిపించును. చాంగ్‌కైషేక్‌ను వేవెలుసేనాని చుంకింగులో గత క్రిస్మసులో చూచి మాట్లాడెను.

ఇండియా ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 3:—

వేవెలుసేనాని మరల ఇండియా, బర్మాసైన్యనాయకత్వమును వహించుట గురించి లండనులో చేసిన ప్రకటనవలెనే ఇచ్చాళ ఉదయం ఇక్కడకూడ అధికార ప్రకటన వెలువడినది.

చిటగాంగు జిల్లా

—(•)—

నాలుగుగ్రామాలనుంచి ప్రజలందరూ వెళ్లిపోవాలనుట

చిటగాంగు, మార్చి 2:—

బెంగాలులో చిటగాంగుజిల్లాలో దక్షిణ హాలీమహరు, ఉత్తరపటెంగా, దక్షిణపటెంగా, తూర్పుపటెంగా అను పేర్లు గల నాల్గు గ్రామాలకు జపానువిమానాలవల్ల అధికమైన నష్టములకలిగేలాను కనబడినందువల్ల యీ గ్రామాలలోని ప్రజలందరూ యీ గ్రామాలనుంచి వెళ్లిపోవాలని బెంగాలు దొరతనంవారు ఉత్తరువు చేశారు. ఈ నాలుగు గ్రామాలలోను మొత్తం 35000 మంది మనుష్యులున్నారు. 3 రోజులలోగానే వీరందరు వెళ్లిపోవాలని వుత్తరువులో వుంది. ఫిబ్రవరి నెల 26 తేదీ నుంచి ప్రజలను పంపివేస్తున్నారు.

బొంబాయినుంచి ప్రజలు వెళ్లిపోవుచుండుట

బొంబాయి, మార్చి 2:—

బొంబాయి నగరంనుంచి మిక్కిలి హెచ్చుమంది ప్రజలు రైలెయినులలో మూడవ తరగతిబళ్లలో యితర స్థలాలకు వెళుతూ వున్నందున రైల్వేకంపెనీవారు తగినయేర్పాటులు నన్నిటినీ చేస్తున్నారు.

వక్షంలో 160,000 మంది

మదరాసు, మార్చి 3:—

పనిలేనివారిని మదరాసు నుండి వెడలిపోవచ్చునని ప్రభుత్వంవారు ఉత్తరువు చేసినప్పటి నుండి సెంట్రలుస్టేషను, ఎగ్మూరు స్టేషనుల నుండి విపరీతంగా రైళ్లలో ప్రయాణీకులు పోవుచున్నారు. ఫిబ్రవరి 28 తో అంతమయ్యేపక్షం దినములలో సెంట్రలుస్టేషనునుండి 80,000 మంది వెడలిపోయిరి. ఎగ్మూరుస్టేషనునుండి కూడ అంతమంది వెడలిపోయిరి. అదికాక యితరాలు చాలమంది బండ్లలోను, కారులలోను పడవలలోను వెడలిపోయిరి.

సూర్లీలు మూయుటచేతను, యితరచోట్లకు పరీక్షలకు విద్యార్థులు కొందరు పోతూ వుండుటచేతను యీవారం అంతా చాల యెక్కువ ప్రయాణీకులుందురని రైల్వేవారు ఎంచుచు, తగుఏర్పాటులు చేయుచున్నారు. ప్రతిరోజు రైళ్లకు ఎక్కువపెట్టెలు కట్టుచున్నారు.

రంగూనుకు తంతివార్తలుండవు

బొంబాయి, మార్చి 3:—

రంగూనుకు తంతివార్తలు పుచ్చుకొనుటను తాత్కాలికముగ ఆపివేసినట్లు బొంబాయి సెంట్రలు టెలిగ్రాఫు ఆఫీసు సూపరింటెండెంటుగారు ప్రకటించుచున్నారు.

ఆస్ట్రేలియా పట్నాలపై దాడి

మెల్బరన్, మార్చి 3:—

జపాను విమానములు ఆస్ట్రేలియా పట్నాలను బ్రూం, నిండ్లాములపై యీ ఉదయం బాంబులనువేసెను. కొద్ది నష్టం కలిగెను.

కావలెను

ఇండియన్ ఎయిర్ ఫోర్సు మరియు సివిల్ యిండస్ట్రీకి యెయిర్‌క్రాఫ్టు మెకానిక్కులుగా తక్కువ రూ. 0-12-0 నుండి 18 నుండి 28 సంవత్సరాల లోపు వయస్సుగల యువకులు కావలెను. అభ్యర్థులు మెట్రిక్యులేషన్ ప్రమాణమువరకు గాని లేక అంతకు సమానమైన ప్రమాణమువరకు గాని యోగ్యతలు కలిగియుండి ఇంగ్లీషు బాగుగా చదువను వ్రాయను నేర్చియుండవలెను. టెక్నికల్ అనుభవము అత్యవసరము లేదు. గాని ఉన్నయెడలమంచిది. శరీరసౌష్టవము బాగా కలిగియుండవలెను.

సబ్‌స్టిటెన్సు అలవెన్సు

ప్రొబేషనరీ కాలములో (దాదాపు 4 మొదలు 6 వారములు వరకు)

నెలకు రు. 27/- లు.

ట్రైయినింగు కొనసాగించుటకు అంగీకరింపబడిన తరువాత

నెలకు రు 37/-లు

తక్కిన పొందువారికి చేరుటతోడనే యూనిఫారం దుస్తులు కొనుటకు కొద్ది అలవెన్సు యివ్వబడును. ట్రైయినింగు కాలమున సదరు దుస్తులను ధరించవలెను.

లాభకరమైన వృత్తి నేర్చుకొనుడు! మీభవిష్యత్తును కాపాడుకొనుడు.

డైరెక్టర్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ వారిచే నిర్వహింపబడుచున్న దిగువ కేంద్రములలో తక్కితు యెంగబడును.

కలకత్తా, జంషెడ్‌పూరు, మద్రాసు, బెనారెస్, పూనా, బొంబాయి, జాంనగర్ (కథియావార్)

పూర్తివివరములు దిగువవారినుండి తెలిసికొనుడు.

టెక్నికల్ రెక్రూటింగ్ ఆఫీసరు, కారక్‌వాలిస్ బారక్సు ట్రినిటీరోడ్డు, బెంగుళూరు.

అసిస్టెంటు టెక్నికల్ రెక్రూటింగ్ ఆఫీసరు పురుసేటలైన్సు, పురుసేట మాండురోడ్, మద్రాసు

డిప్యూటీ టెక్నికల్ రెక్రూటింగ్ ఆఫీసరు, ట్రిచీరోడ్, కోయంబత్తూరు.

ఏండ్లతరబడి అజీర్ణవ్యాధి

ఒక్కొక్కప్పుడు ప్రాణమును భరించుట దుర్భరముగా నుండెను

ఇప్పుడైతే ఎల్లప్పుడు

ఇర్వింగ్స్ ఈస్ట్ వైట్

IRVING'S

Yeast-Vite

TONIC TABLETS

నీసాటప్పక మా ఇంట్లో యుండితీరును

అయ్యా, నాభార్య మీ ఈస్టు టైట్ బిళ్లలను సేవించినప్పటినుంచి, అది ఆమెకు ఎట్టి అద్భుతగుణమును చూపెట్టినదో మీకు తెలుపుట నా కర్తవ్యముగా నున్నది. కొన్ని ఏండ్లుగా భరింపనంతటి అజీర్ణవ్యాధిచే బాధపడుచుండెను. ఒక్కొక్కప్పుడు ప్రాణమును భరించుట దుర్లభముగా నుండెను.

ఇప్పుడు మా ఇంట్లో తప్పక ఒకనీసా యుండితీరును. కొన్ని నెలలనుండి దినమునకు రెండేసిబిళ్లలచొప్పున సేవించుచున్నది. ప్రారంభించినప్పటినుంచి నేటివరకు ఆత్రర్తికి సంబంధించిన బాగు లేమియు లేవు.

ఇంతటి చిన్ననీసా ఎంత అద్భుతఫలము నొసంగునో ప్రజలు గ్రహించిన, వారే ఆశ్చర్యపడుదురు. ఆదాయము తక్కువగానుండు ఈదినాలలో ఒకనీసా ఈస్టు టైట్ బిళ్లలను కొనిన సన్మార్గులు మీరేబును ఖర్చుపెట్టినవారగుదురు. ఇప్పటి రోగాలనుండి భయమనునది యుండదు. మీకు ఇష్టమున్న ఈ ఉత్తరపు ఏభాగమునైనను ప్రచురణనిమిత్తము ఉపయోగించుటకు నా అభ్యంతరమేమియులేదు. ఇట్లు: డబ్ల్యు.పి. (W.P.)

"క్షణకాలములో ఉపశమనము"

అయ్యా, నేను 12 నెలలనుండి తలనొప్పి, వాతరోగము వీటికి లోనైనాను. మీ ఈస్టు టైట్ బిళ్లలను పరీక్షించు నిమిత్తము ఒక వారంక్రిందట ప్రారంభించితిని. దీనిఫలము ఇంతితని చెప్పనలవిగాదు. ఒకవారంలోనే ఎంతో మేలుచేసినది. నాబలనే బాధపడు నాబంధువులందరికి దీనినే సిఫారసు చేసెదను.

మీ కృతజ్ఞుడు, డబ్ల్యు.పి. (W.P.)

రహస్యము

బి, టబ్లెట్సు ఫారాశాస్త్రమునుండు కొపధ సంబంధ సైన ఈస్ట్, గట్టు ఇర్వింగ్ సంబంధమైన ఇతర మూలకములు నుండు టనములు శాస్త్రోక్తముగా కలుపబడినవి. సర్వత్ర మంచివిగనుక సంబంధులకు ఇదియే రహస్యధారణము, అత్యల్పశాలములో గుణమును చూపు టాలో అన్న ఈస్ట్ టైట్ ప్రథమస్థానము.

గుబులు లేకున్న డబ్బు ఇవ్వబడును

"గుణములేకున్న డబ్బు ఇవ్వబడును" అనుచదువును మీ రెవ్వరైన అంగీకరించినాలో లేకున్న ఇవ్వబడైనా అంగీకరించుడు, మీ ఆరోగ్యము చెడినా, సన్నటి తనున్న, తలనొప్పి, వాతరోగము ఇల్లెక్కడంతే బాధపడుచున్న ఈబిళ్లనుధర్మపైనా లేదా ఫ్లోరులోనైన ఈస్ట్ టైట్ బిళ్లల నీసా నొదలనివారమవుదు, అందులో ఇనుపరుచదనితని సేవించుడు, మీకు తృప్తిగలుగన్న ఈ ఉత్తరపుబిళ్లల స్వీకరించి నేనే మాకు పంపుడు, మీ డబ్బు మీకు వాపసు ఇవ్వబడును, ఇర్వింగ్స్ ఈస్ట్ టైట్ బిళ్లలు అందరు ఖచ్చితమైన స్థానాలలో దొరకును.

సోల్ మాన్యుఫాక్చరర్సు:

ఇర్వింగ్స్ ఈస్ట్ టైట్ లిమిటెడ్, బాట్‌ఫర్డు-ఇంగ్లాండు.

Y. V. 7.

ఆంధ్రదేశ వార్తలు

వినుకొండ

ఫిబ్రవరి 26:— నిన్నటిదినం వినుకొండ వైశ్యయువజనసంఘ కార్యవర్గసమావేశము శ్రీ నేలళ్ళ బాపనయ్యగుప్తగారి అధ్యక్షతను జరిగినది. మార్చి నెలాఖరున గుంటూరు జిల్లా వైశ్యయువజనమహాసభ, జిల్లామహిళా సభ, స్థానిక వైశ్యయువజనసంఘ వార్షికోత్సవము జరుప తీర్మానింపబడెను. (ఒ. వి.)

పొందూరు

విజయనగరం, ఫిబ్రవరి 27:— శ్రీసాయిబాబా వీరభద్ర సాయిక్షేత్రమను అందు నేల్సన్ సొసైటి అను పేరుతో 84 మంది సభ్యులతో పొందూరు చేనేత పారిశ్రామికుల ఒక సహకార సంఘమును స్థాపించుకొనిరి. (స్వ. వి.)

గిద్దలూరు

మార్చి 1:— స్థానిక పప్పులబట్టీలకూలీలు, ప్రస్తుత యుద్ధపరిస్థితులవలన తమబండారముల క్రయము అధికముగ పెరిగినందున, కూలీలను రు 0-12-0 నుంచి రు 1-0-0 పెంచవలయునని కోరిరి. ఆకోర్కెను సాహుకార్లు నిరాకరించినందున, గత నాలుగురోజులనుండి వీరు పనిమాని సమ్మెజేయుచున్నారు. (స్వ. వి.)

శ్రీకాకుళం

ఫిబ్రవరి 28:- స్థానిక క్రిస్టియన్ సంఘమువారు 28 వ తేదీన చర్చిలో బహిరంగసభ జేసి యీ పట్టణములో సబుమేజస్ట్రేటుగా పనిచేయుచున్న డి. యస్. మండపాక బి. ఎ. గారికి బొబ్బిలి డిప్యూటీ తహశీల్దారుగా ట్రాన్సఫర్ అయినందునకు స్కూల్ ఇన్‌స్పెక్టరుగాయుండి తణుకుకు బదలీకాబడిన మిస్. యడ్. విన్ బి. ఎ. ఎల్. టి. గారికిని వీడ్కోలు సల్పిరి. (స్వ. వి.)

రాజాం

ఫిబ్రవరి 26:—యిచ్చట 21 తేదిలగాయితు 24 తేదీ వరకు జరిగిన పోలిపల్లి అమ్మవారి జాతరకు వేలకొలది ప్రజలు వచ్చినారు. స్థానికపట్టణ కాంగ్రెసు సంఘమువారు యాత్రా స్థలంలో సూత్రయజ్ఞమును యేర్పాటు చేసారు. యజ్ఞం అతి జయప్రదంగా జరిగినది. నాయకులు నిర్మాణ కార్యక్రమంగూర్చి, ఖద్దరుప్రాముఖ్యంగూర్చి ప్రజలకు నచ్చ చెప్పారు. (స్వ. వి.)

బందరు

మార్చి 1:—ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కృష్ణా బ్రాంచి వారి సభ నిన్న సాయంకాలము బందరులోని జిల్లాడాక్టరు ఆఫీసు ఆవరణలో జరిగెను. జిల్లాడాక్టరుగారైన డా॥ యస్. యస్. సుబ్బిరుగారు అధ్యక్షత వహించిరి. ఆర్. ఎం. ఓ. గారైన శ్రీ ముప్పిడి వెంకటసుబ్బారావుగారును, డా॥ కె. వి సుబ్బారావు పంతులుగారును కడుపు, లివరజాబ్యములవిషయమై కేసు రిపోర్టులను చదివినతర్వాత, సభ్యులకు అల్పాహారము లిత్రబడెను. (స్వ. వి)

వెద్దాపురం

ఫిబ్రవరి 28:—స్థానిక డిప్యూటి కలెక్టరుగారగు రావుసాహెబు రంగప్ప బంగారాగార్ని ఇండియాప్రభుత్వ కాఫీ కంట్రోలు శాఖకు బెంగుళూరుకు మార్చినట్లు వుత్తరువులు వచ్చినవి.

నిన్న సాయంకాలము శ్రీ పి. యస్. నాసుటేవన్, మ్యునిసిపల్ స్పెషల్ ఆఫీసరుగారు వారి గౌరవార్థము మ్యునిసిపల్ భవనమునందు అల్పాహారవిందొసగిరి. యీ ఉదయము పెద్దాపురం క్లబ్బువారు విక్టోరియా మెమోరియల్ టవున్‌హాలువారున్న అల్పాహారవిందొసగి ఛాయాపటములనుతీయించిరి.

వీరు ఈ సాయంకాలము మెయిలులో బెంగుళూరుకు ప్రయాణమైరి.

ప్రస్తుతము శ్రీ మహమ్మద్ యిస్మాయిల్‌సాహెబు బహదూరు, కాకినాడ కలెక్టరుగారి పర్సనల్ అసిస్టెంటుగారు తాత్కాలికముగా వీరివద్ద ఛార్జీతీసికొనిరి. (స్వ. వి.)

శ్రీకాకుళం మ్యునిసిపాలిటి

శ్రీకాకుళం, ఫిబ్రవరి 28:— మొన్నటిదినమున శ్రీకాకుళం పురపాలక సంఘమువారు వైర్‌మాన్ శ్రీ చల్లా నరసింహం బి. ఏ. యం. యల్. ఏ. గారి అగ్రక్షతను సమావేశమై జవహర్‌లాల్‌బజార్ సెంటరులో అలంకారయుతమగు లైటును పెట్టుటకుగాను నవజీవన్ నాట్యమండలివారి మిస్. ప్రేమ బి. ఏ. నాటకమును ఆడించుటకును, యిప్పుడున్న ఉద్దరు శానిటరీ యిన స్పెక్టర్లలో నొకరు రిటైరు అయినందున మిగిలిన ఒక్క శానిటరీ యిన స్పెక్టరుతోనే పని సాగించుటకును తీర్మానించిరి. (స్వ. వి)

ఏలూరు పట్టణ పత్రికారచయితల మహాసభ

జిల్లాకలెక్టరు అధ్యక్షతను జరుగుట

ప్రజాభిప్రాయము ఆ ప్రాంతపు పత్రికా సంపాదకీయాభిప్రాయమే!

(స్వకీయవిలేఖరి)

ఏలూరు, ఫిబ్రవరి 28: — ఏలూరుపట్టణమందలి పత్రికారచయితల మహాసభ నేటిమధ్యాహ్నము పురపాలకసంఘ భవనమున జిల్లా కలెక్టరు, జిల్లా ప్రెస్ అడ్వైజరు అయిన రా.బ., సి. జే. పాలుగారి అధ్యక్షతను జరిగియుండెను.

సభాప్రారంభమున అతిథులకు అల్పాహారవిందొసంగబడెను. అనంతరము సంఘ అధ్యక్షుడైన శ్రీజం. లక్ష్మన్నగారు ఉపన్యసించుచు జిల్లాప్రెసు అడ్వైజర్‌గానైన కలెక్టరుగారు 15 రోజుల కొకసారి పత్రికా రచయితలను కలిసికొని, వారితో అన్ని విషయములు చర్చించుటకు సంసిద్ధత వెలిపినందుకు వారిని అభినందించిరి.

అనంతరము దివాను బహదూరు మోతే గంగరాజు జమీందారుగారు (ఆహ్వాన సంఘాధ్యక్షులు) ఉపన్యసించుచూ, ఆంధ్రదేశమునందనేక ప్రముఖ పత్రికా రచయితలు ఇచటనే నుద్భవించిరనియూ, ఆ వృత్తికి మణిభూషణులవలె ప్రభవిల్లిరనియూ, శ్రీ॥ శ్రీ॥ దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులుగారు ఆంధ్రదేశమునకు తమ పత్రికద్వారా అమితమగు సేవజేయుటయేగాక, పత్రికా రచయితా వృత్తివిగూడ అభివృద్ధిలోనికి దీసికొనివచ్చిరనిరి.

తరువాత శ్రీ॥ మూల్పూరి రంగయ్యగారు సభను ప్రారంభించిరి.

అనంతరము అధ్యక్షులను సి. జె పాలుగారు, ఉపన్యసించుచు పత్రికారచయితల వృత్తి ముఖ్యముగా అన్నిటికన్న ప్రధానమైనదనిరి. దేశము నభివృద్ధికి దీసికొనివచ్చుటకు పత్రికారచయితల కున్నంతశక్తి మరొకటికి లేదనిరి. ప్రజాభిప్రాయమని సామాన్యముగా భావింపబడు అభిప్రాయము సాధారణముగా, ఆ ప్రాంతీయ వార్తాపత్రికా సంపాదకీయాభిప్రాయములే యై యుండునని యూ, ఈ విషయము భారతదేశమునందు మరింత సత్యమనియు నుడివిరి.

తీర్మానములు

కార్యదర్శి నివేదిక జదువుటయైన పిమ్మట, సభవారు అఖిలభారత సంపాదకుల సభకు తిరిగి అధ్యక్షుడుగా ఎన్నుకొనబడినందుకు శ్రీ కె. శ్రీనివాసన్‌గారి నభినందించుచునూ, ఆంధ్రపేపరుమిల్లును తిరిగినడుపునటులు చేయవలెనని ప్రభుత్వమును జోరుచునూ తీర్మానించిరి.

కార్యవర్గం ఎన్నిక

తరువాత, శ్రీ నం. చలపతిరావుగారధ్యక్షులుగనూ, ఈ వెంకట్రావుగారుపాధ్యక్షులుగనూ, జం. లక్ష్మన్నగారు, ఎం. కోటయ్యనాయుడుగారు ప్రధానసహాయ కార్యదర్శులుగనూ యెన్నుకోబడిరి.

బందరు కాపు విద్యార్థి సంఘ వార్షికోత్సవము

హాస్టలుకై భూరి విరాళముల వాగ్దానములు

బందరు, మార్చి 1:— బందరులోని కాపు విద్యార్థి సంఘమువారి వార్షికోత్సవము నిన్న సాయంకాలము కృష్ణా సెంట్రల్ కో ఆపరేటివ్ బ్యాంకు ఆఫీసులో శ్రీ కొల్లిపర వెంకటరమణయ్యనాయుడుగారి అధ్యక్షతను జరిగెను. కార్యదర్శి రిపోర్టు చదివినతర్వాత, ప్రోగ్రాములోని అయిటములపై చర్చజరిగెను. సభను ముగింపు చేయుచూ అధ్యక్షులు ఉపన్యాసములో కాపు విద్యార్థులకు బందరులో వసతి గృహము (హాస్టల్) ఏర్పాటుకుగాను ఫ్రెంచిపేటలో ఎనిమిది యకరముల తోటను అందులోని బిల్డింగును, సుమారు 12వేల ఖరీదుగల దానిని బందరుకాపురస్థులును, బ్యాంకర్లును, వ్యాపారస్థులునగు శ్రీ కూనపరెడ్డి వీరరాఘవయ్యనాయుడుగారు కొనియిచ్చుటకును, ఆతోటలోని బిల్డింగు వసతిగృహమునకుచాలనంతటి దగుటచే, రిటైర్డు తహశీల్దారుగారైన శ్రీ అడపా సుబ్బారావునాయుడుగారు రు 3000 విరాళము నిచ్చెదరనియు, శ్రీ కొల్లిపర వెంకటరమణయ్యనాయుడు వగైరాలు ఇంకొక బిల్డింగును ఆతోటలోనే కట్టించుటకును వాగ్దానముల తెలియపర్చిరి. శ్రీ రాఘవయ్యనాయుడుగారు వెంటనే 8 ఎకరములతోట అందులోని బిల్డింగునకొనిసంఘమునకు నిచ్చి, యితర విధముగా కాపుయువజనులకు సహాయము చేయవలెనని సంఘము తరపున కృతజ్ఞతావందనము లర్పించుచు కార్యదర్శి విజ్ఞప్తిచేసిరి. (స్వ. వి.)

భారతదేశమునకు స్వరాజ్యము

గుంటూరులో శ్రీకాళేశ్వరరావుగారి ప్రసంగం

(స్వకీయవిలేఖరి)

గుంటూరు, మార్చి 1:— శ్రీయుత యే. కాళేశ్వరరావుగారు మొన్న శనివారమునాడు గాంధిపార్కునందు రాజకీయ పరిస్థితులను గూర్చి ఉపన్యసించిరి. సభకు శ్రీయుత వడింపల్లి నరసింహారావుగారు అధ్యక్షత వహించిరి.

శ్రీ కాళేశ్వరరావుగారు ఉపన్యసించుచు ప్రపంచములోని యుద్ధములకల్ల కొందరికి మేలును, మరికొందరికి కీడునుకలుగుననియు, కాని, యీసమయమునందే భారతదేశమునకు స్వాతంత్ర్యము తప్పక రావలెననియు సూచించిరి గతయుద్ధమును (1914-18) బానిస దేశముల యందు స్వదేశీ తత్త్వము బాగుగా వ్యాపించి జాతీయాభిమానము కలుగజేసినది. ఆలాగుననే ఈసమయమందు స్వరాజ్యములేని దేశములందు స్వరాజ్యకాంక్షకలిగింపజేసినదనియు, యీ జాతీయవాంఛ మరెత్తిగిరి బ్రిటిషుప్రభుత్వమువారు తక్షణమే భారతీయులకు స్వరాజ్య మివ్వవలెననియు కోరిరి. యుద్ధానంతరమున, హిందూదేశమునకు స్వరాజ్యము తప్పకవచ్చునని ఆశించిరి. బ్రిటిషు ప్రభుత్వము వారు యిప్పుడైనను, భారతదేశమునకు స్వరాజ్య మిచ్చిన, భారతీయులు యుద్ధవిషయములందు ప్రభుత్వపువారికి సంపూర్ణసహాయముచేసి, యుద్ధమునందు జపానును, జర్మనీలను ఓడించి, విజయము పొందెదరని నుడివిరి.

సంపూర్ణస్వరాజ్య మివ్వనిదే భారతదేశమందు ప్రస్తుతి రాజకీయప్రతిష్టంభన తొలగదని చెప్పుచు తమ యుపన్యాసము పూర్తిగావించిరి.

అధ్యక్షుని తుదిపలుకులతో సభముగిసెను.

బందరు మునిసిపల్ మీటింగు

ఇంటిపన్ను హెచ్చింపబడుట

బందరు, మార్చి 1:— నిన్న సాయంకాలము బందరు మునిసిపల్ కౌన్సిలువారి అత్యవసర సమావేశము చైర్‌మన్‌గారైన జనాబ్ యం. యం. తక్కీసాహెబుగారి అధ్యక్షతను జరిగెను. ఈసభ ప్రారంభించకపూర్వము నేతుజన్నాలాలు బజాజిగారి అకాలమరణమునకు చింతిల్లుచూ, సభ ఆయిదునిమిషములు వాయిదావేయబడెను.

తదుపరి, కౌన్సిలు సామాన్యసభ వైస్ చైర్‌మన్‌గారైన శ్రీ వి. యు. భీమరాజుగారి అధ్యక్షతను జరిగెను. లోగడ కౌన్సిలువారు తీర్మానించి పత్రికలలోను, గెజెటులోను ప్రచురించిన ప్రకారము 1 4 42 వ తేదీనుండి ఇంటిపన్నులను ప్రస్తుతము ఉన్న నాటిపై నూటికి రూ 2/-ల చొప్పున వృద్ధిచేసి వసూలుచేయుటకును తీర్మానించిరి. (స్వ. వి.)

బందరులో ఏ. ఆర్. పి. ఆఫీసరు

బందరు, మార్చి 1:— బందరులో ఏ. ఆర్. పి. శిక్షణ నిచ్చుటకు పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటుగా పనిచేసి ఫించను అనుభవించుచున్న శ్రీపసుమర్తి కనకరాజు పంతులుగారు యిచ్చట ఏ. ఆర్. పి. ఆఫీసరుగా అపాయింటు చేయబడిరి. శ్రీ కనకరాజుగారు నిన్న యిచ్చట ఛార్జీతీసుకొనిరి. (స్వ. వి.)

గిద్దలూరు పంచాయతీబోర్డు ఎన్నికలు

గిద్దలూరు, మార్చి 1— ఒకటిన్నర సంవత్సరంక్రితము రద్దుగావింపబడియుండిన స్థానిక పంచాయతీ బోర్డును తిరిగి ఎన్నికలు జరుపుటకు ప్రభుత్వము అనుమతించినందున, నిన్నటి దినము పదునాలును వార్డులకు పరుసైదుగురు నామినేషనులు దాఖలు చేసిరి. ఈ దినమ సుదాహరింపబడిన వారలు ఏకగ్రీవముగ ఎన్నుకోబడినటులు ప్రకటింపబడినది. 1. శ్రీ యుత దప్పిలిర. గా రెడ్డి, (2) డాక్టరు సుసర్ల గోపాలశర్మ, 3 డాక్టర్ యల్. వి. రాబర్టు 4 నటుకుల రామకోటయ్య, 5 చీతిరాల బాలయ్య, 6 యకటేల రంగన్న, 7 పయ్యావుల ఇమాంనాయక్, 8 షేక్ హుసేన్ పీరాన్, 9 మీరాన్‌సాహెబు, 10 బొజ్జా వెంకటపతి నాయుడు, 11 యాదగిరి వెంకటస్వామినాయుడు, 12 బి. లక్ష్మనరసయ్య, 13 డి. పి. రంగారెడ్డిగారలు పోటీలేకుండ ఎన్నుకొనబడిరి.

9 వ వార్డునకుమాత్రం 1 గడ్డం పెద్దసుబ్బారెడ్డి, 2 పల్లెవొన్నూరుమాత్రము పోటీజేయుచున్నందున ఎన్నిక ఈనెల 23 వ తేదిని జరుగును. (స్వ. వి.)

హైదరాబాదు పాఠశాలలలో హిందూస్థానీభాష

విద్యాశాఖమంత్రి సమర్థన

మహాత్మునిసిద్ధాంతమే అనుసరింప బడుచున్నదను వాదన

బోరంగాబాదు, మార్చి 2:— నిన్నరాత్రి బోరంగాబాదు రేడియో స్టేషనునుంచి నైజాం ప్రభుత్వవిద్యాశాఖ మంత్రి నవాబు మెహదీ యార్జంగుబహదూరుగారి క్రింది విధముగ మాట్లాడిరి:—

మాతృభాషలో పిల్లలకు విద్యనేర్పవలెననియు, స్థానిక దేశభాషను మరొకదానిని నేర్పవలెననియు, సిద్ధాంతమందరును అంగీకరించినదే. హైదరాబాదులో ప్రజలు మాట్లాడే నాలుగు భాషలలో నేదేనొకదానిలో విద్యనునేర్పవచ్చును. కాని హైదరాబాదు హిందూస్థానీలో బోధనంగీకరించెను. అందుకు కారణము అది భారతజాతీయభాషయనియు, నైజాంసంస్థానములో సామాన్యభాషయనుట చేతనే. పూనాలో మహారాష్ట్ర విశ్వవిద్యాలయమును, వాల్తేరులో తెలుగు విశ్వవిద్యాలయమును, మైసూరులో కన్నడవిశ్వవిద్యాలయమును స్థాపించుట నాకు సమ్మతమే. కాని హైదరాబాదులో నాలుగు విశ్వవిద్యాలయములను స్థాపించుట ఆర్థిక కారణముల చేత సాధ్యముగాదు.

ప్రయివేటు తరగతులలో చదువుతూవున్న పిల్లలకందరికి వారివారి మాతృభాషలలోనే చదువు చెప్పబడును. సెకండరీ తరగతులలో చదువగోరిన విద్యార్థులలో అటుపిమ్మట కళాశాల తరగతులలో చేరగోరేవారికి హిందూస్తానీభాషలో చదువు చెప్పబడును. నైజాము సంస్థానంలో వుద్యోగాలను చేయగోరేవారికి హిందూస్తానీ ముఖ్యంగా వచ్చి వుండవలెను. ఈ సంస్థానం ప్రభుత్వంవారి వ్యవహారాలన్నీ హిందూస్తానీలోనే జరుగుతూ వుంటాయి.

మహాత్ముని సిద్ధాంతం

కాశీ హిందూవిశ్వవిద్యాలయ రజతోత్సవ సభలో గాంధిమహాత్ముడు ఉపన్యసించినప్పుడు తెలిపిన సిద్ధాంతమునే ప్రతివైనంతవరకు అనుసరించవలెనని నైజాము దొరతనంవారు నిశ్చయించారు. హిందూస్తానీ భాషలోని పదాలు చాలా సులభమైనవిగా వుండవలెను. ఈ భాషలో ఫార్సీ, అరబ్బీ, సంస్కృతం మొదలైనభాషలలోని పదములను చేర్చగూడదు. అని గాంధిమహాత్ముడు చెప్పాడు. నైజాము సంస్థానంవారీ పద్ధతినే అనుసరిస్తారు. విద్యార్థులలో ఎవరికి యే విషయంలో యెక్కువ ఆసక్తి వుంటుందో ఆ విషయంలోనే వారికి ప్రత్యేకంగా ట్రెయినింగు యియ్యబడును. హిందువులకు ముస్లిములకు సమానమైన విజ్ఞానము అతిప్రాచీనకాలము నుంచి యిండియాలో వుంది. దీనివల్లనే హిందూస్థానీభాష యేర్పడ్డది గనుక యీ విజ్ఞానమును ప్రోత్సాహపరుచుటకు నైజాము దొరతనంవారు ప్రయత్నిస్తున్నారు.

తెలుగు, కన్నడము, మహారాష్ట్రము యీ మూడుభాషలలోను ఉన్నత తరగతులలోని విద్యార్థులకు చదువు చెప్పుటకు ఉస్మానియా విశ్వవిద్యాలయంవా రేర్పాటు చేస్తున్నారు. మాతృభాషలలో విద్యనభ్యసించి ఎం. ఏ. డిగ్రీనికూడా బడయవచ్చును. ఇటువంటి యేర్పాటు ఇండియాలో మరేవిశ్వవిద్యాలయములోను కూడా లేదు. (అ. ప్రె)

కీ. శే. ర్యాలి శేషగిరిరావుగారు

ఏలూరు, ఫిబ్రవరి 28:— ఏలూరు మ్యునిసిపలు హైస్కూలులో 20 సంవత్సరములనుండి ఉపాధ్యాయులుగా పనిచేయుచున్న శ్రీ ర్యాలి శేషగిరిరావుగారు నిన్న మధ్యాహ్నము పరమపదించిరి. శ్రీ శేషగిరిరావుగారు యిదివరలో ఈపాఠశాలలోనే జజనియుండిరి. ప్రభుత్వమువారు ఉన్నత తరగతులలో దేశభాషలలోనే విద్యబోధించుపద్ధతి ప్రవేశపెట్టినపుడు ప్రముఖ మయిన తెలుగు జాగ్రఫీ వాచకములు వీరు వ్రాసియుండిరి. వీరి మరణమునకు విచారసూచకముగా నిన్న పాఠశాల మూయబడెను. నేటి సాయంకాలము వారి మృతికి విచారము తెల్పుచూ యుపాధ్యాయ సంఘమువారు సామూహికతీర్మానం చేశారు. నేటి యుదయం పాఠశాల ప్రారంభములో పాఠశాలలోని బాలురందరూ ఒకచోట సమావేశమై ౫ నిమిషములు మౌనము వహించిరి. (స్వ. వి.)

శ్రీ హరి నాగభూషణంగారి సన్మానమునకు నాటకప్రదర్శనము

బందరు, మార్చి 1:— వాగ్గేయకారక బ్రహ్మశ్రీ హరి నాగభూషణముగారి సన్మాన సందర్భమున బందరులోని ఇండియన్ డ్రామాటిక్సు కంపెనీవారు 27-2-42 వ తేదీన మినర్వాహాలునందు వింధ్యారాణి నాటకమును ప్రదర్శించి, ప్రదర్శనమునకు వచ్చినవారిని సన్మాన సంఘమువారికి నొసంగిరి. (స్వ. వి.)

బ్రిటిషు ప్రభుత్వం సద్భావంప్రకటించవలెను

అప్పుడే భారతీయులు మనఃపూర్వకంగ సహాయం చేయగలరు

భేదాభిప్రాయాల సమన్వయం అసాధ్యమగు కార్యంకాదు

బ్రిటనుకు సింధు, బెంగాలు ప్రధానుల హెచ్చరిక

ఢిల్లీ, మార్చి 2.— బెంగాలుప్రధాని ఫజులుల్ హక్‌గారు, సింధుప్రధాని అల్లాబక్సుగారు ఈక్రింది ప్రకటన గావించుచున్నారు.

"ఇండియా స్వపరిపాలనమును గురించి బ్రిటను దొరతనంవారు కొన్ని రోజులలోగానే మళ్లీ పక్రటనచేస్తారని తెలిసింది. ఇండియాకు వెంటనే స్వాతంత్ర్యయియ్యబడునని యీప్రకటనలో బ్రిటను దొరతనంవారు గారంటీగా తెలుపవలెను. లేకపోతే ఇండియాలో యిప్పుడున్న స్థితి తులలోంచి లేశమైనా మార్పుకలగదు. మేమిద్దరముగ్రి ఇండియాలో చెరివక రాష్ట్రానికి ప్రధానమంత్రులుగావున్నాము. ఈరెండు రాష్ట్రములలోను రాష్ట్రీయస్వపరిపాలనమే జరుగుతూవుంది గాని గవర్నరుల నిరంకుశపరిపాలనము జరగడములేదు. ఇండియాలో స్వపరిపాలనకు ఏర్పడవలెనని ముస్లిములుకూడా ముఖ్యంగా కోరుతూనే వున్నారని మేము నిర్ధారణగా చెప్పగలము. ఇండియాలో స్వపరిపాలనమున ఏర్పడిన యడల ముస్లిములు కూడా యుద్ధకార్యాలలో మనఃపూర్వకంగా సహాయం చేస్తారు.

భేదాభిప్రాయాలను సమన్వయ మొనర్చడం అసాధ్యంకాదు.

ఇండియాలో స్వపరిపాలనమును ఏర్పరచుటకు చాలా కష్టాలువున్నాయని జిన్నాగారు వ్రాసిన లేఖలోని కొన్ని భాగాలను సర్ జార్జి మర్టరుగారు ప్రకటించారు. ఈ కష్టాలువున్న మాట నిజమేగాని అవి తొలగించబడడానికి వీలులేనంత గొప్పవికావు. హిందువులకు ముస్లిములకు సమాధానము కుదిరితేగాని ఇండియాలో స్వపరిపాలనమును యేర్పరుచుటకు వీలులేదని బ్రిటను దొరతనంవారు యిదివరకు పాడుతూవున్న పాతపాటనే యిప్పుడుకూడా వారు పాడేయడల యిండియాలో స్వపరిపాలనము నేర్పరుచుట బ్రిటను దొరతనంవారి కెంతమాత్రము యిష్టంలేదు గనక వారాసంగతిని వెల్లడించకుండా హిందువులకు ముస్లింలకు సమాధానంకుదరలేదన్న కారణమును వకమిషగా తెలుపుతున్నారు" అనే నిందకు బ్రిటను దొరతనంవారు నవసరంగా పాత్రులుకావలసి వస్తుంది. స్వాతంత్ర్యమును బడయుటకు ఇండియాకు నిర్వివాదమైన హక్కువున్నది.

భారతీయులు – యుద్ధసహాయం

నిజమైన ప్రభుత్వాధికారమును బ్రిటను దొరతనంవారు ప్రజలకు వశపరచివయడల యుద్ధంలో భారతీయులు మనఃపూర్వకంగా అత్యధికమైన సహాయమును చేయగలరు. బెంగాలు పంజాబు సింధు రాష్ట్రాలలో ప్రజలచే యెన్నుకోబడిన ప్రతినిధులు పరిపాలనము చాలా శ్రేష్ఠంగా జరుగుతూవుంది. ప్రజలకు సంతృప్తికలిగేరీతిని సెంటరులోకూడా ప్రజాప్రతినిధుల పరిపాలనము నేర్పరచిన యడల యిప్పుడు ఇతర రాష్ట్రాలలో యేర్పడ్డ అవస్థంతనుకూడా తొలగిపోతుంది. ఇటువైపు ఇండియాలో ప్రజల విశ్వాసమును బడయగలిగిన నాయకులే ప్రభుత్వసంఘములలో సభ్యులుగా వుండి దేశమును పరిపాలించవలెను. ప్రజల విశ్వాసమును పూర్తిగా బడయగలగడంవల్ల ప్రజల పక్షమున ధైర్యంగా మాట్లాడుటకు అర్హతలేనవారే విదేశాలలో బ్రిటను మిత్రమండలి సంఘాలలోకూడా భారతప్రతినిధులుగా వుండవలెను. యుద్ధానంతరము ప్రపంచమంతన్ని దేశాలలోను పునర్నిర్మాణము జరిగినప్పుడు చీనా, రష్యా బ్రిటను అమెరికా మొదలైనదేశాల యువజనులకు యే విషయంలోను తీసిపోకుండా భారత యువజనులుకూడా ముఖ్యంగా పనిచెయ్యవలెను. ధనికులమీదను ఆస్తిపరులమీదను యేర్పరుచుకొన్న మతాలవారిమీదను బ్రిటను దొరతనంవారెక్కువ పక్షపాతమును చూపుతూ వున్నంత కాలమూ భారతదేశం రక్షణము నిమిత్తము తమ ప్రాణములను కూడా అర్పించుటకు లేగినంత స్ఫూర్తోత్సాహము భారత యువజనులకు కలుగదు. ఇండియాలోను ప్రపంచంలో అన్ని దేశాలలోకూడా న్యాయమున్నూ, స్వాతంత్ర్యమున్నూ, ప్రజాపరిపాలనమున్నూకూడా యేర్పడవలెను. (అ. ప్రె.)

గవర్నరు యుద్ధనిధి

మదరాసు గవర్నరుగారి యుద్ధనిధి ఫిబ్రవరి 28 వ తేదీన రూ 46427-5-6 వసూలయింది అందు అత్యధికం రూ 409 37-0-4 తిరుచునాపల్లి జిల్లానుండి దీనితో మొత్తం రూ 1,97,37, 372-14-7.

FREE

FRENCH ART PHOTOS taken from real lives of YOUNG GIRLS in very charming poses. Sample against -/5/- postage stamps with catalogue Free.

F (2-65)

FRENCH PHOTO HOUSE (D.10)

Durgiana, Amritsar.

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ

హెడ్డాఫీసు: ఏలూరు.

శాస్త్రోక్తమైన, గుణవంతములయిన సమస్త ఆయుర్వేద ఔషధములు యుద్ధపూర్వపు ధరలకు విక్రయించబడును.

కేటలాగు ఉచితము.

మనవి

సమస్త ఆయుర్వేద ఔషధములకు ఖ్యాతిగాంచిన నిలయం.

శ్రీ సంజీవిని ఆయుర్వేద ఫార్మసి,

హెడ్

ఆఖరు 5-వ వారము
శ్రీదుర్గాకళామందిరము
బెజవాడ.
27-2-42 శుక్రవారం
మొదలు
శోభనాచల పిక్చర్సువారి
క్రొత్త తెలుగు టాకీ
భక్త ప్రహ్లాద
గగ్గయ్య, రాజేశ్వరి, రామకృష్ణ శాస్త్రి, కుంవట్ల, నారాయణరావు, వరలక్ష్మి, వరిపూర్ణ, కోటీశ్వరరావు మున్నగు సుప్రసిద్ధులు నటించినది.
ఇందుతో ప్రస్తుతము జరుగు యుద్ధరీలుకూడా తెలుగులో ప్రదర్శించబడును.

ఆర్షరసాయనశాల
ముక్త్యాల (కృష్ణా)
మా ప్రసిద్ధౌషధములనుఒకసారివాడిచూడుడు:
1. అభ్రకభస్మము(అమృతమువంటిది)
2. వసంతకుసుమాకరము (ప్రమేహములకు పెన్నిధి)
3. మహాసూతికాభరణము (బాలింతలకు పరమౌషధము)
4. సువర్ణ సుందరరసము (సర్వమేహములకు సంజీవి)
5. క్షీరబలాతైలము (వాతరోగములకు వజ్రాయుధము)
6. మహా సూర్యావర్తి (పైత్యరోగాలను పారదోలును)
ఇంకా సమస్తయుర్వేదౌషధములు దొరకును. స్వయముగా వచ్చిగాని, ఉత్తరప్రత్యుత్తరములద్వారాగాని సలహా పొందవచ్చును.
Consulting Physician:—
ఆయుర్వేదభూషణ నెం. 6.
వేటూరి శంకరశాస్త్రి, ఎ.ఎం.ఎ.సి.

"ఈవాళ ప్రొద్దున మెక్లీన్‌తో పండ్లు తోమితిరా?"

"ఆహా! ఆరోగ్యదాయకమైన పండ్లు ఎంత లాభదాయకమో మీకు తెలిసినట్లున్నదే."

పండ్లు కృళ్లిన అవి తిరిగి పెరుగవను సంగతి ఇతనికి బాగుగా తెలుసును. అందుకని ఇతను రాత్రిప్రొద్దునకూడా మెక్లీన్స్ పెరాక్సైడ్ (Peroxide) టూత్‌పేస్టు ఉపయోగించును. మీరుకూడా మెక్లీన్ వాడి నోటికి ఆరోగ్యమును చేకూర్చి, పండ్లు తళతళ మెరయునట్లు చేయుడు.
నేడే మెక్లీన్‌కు మార్చుడు.



అన్ని డబ్బాలలో, అందరు చిల్లర వద్ద దొరకును.
నెం. 2181

లండను మార్కెట్టు

(యూ. ప్రెస్ కేబిల్)

లండను, మార్చి 2:—

స్టాక్ ఎక్స్ఛేంజిలో గిల్టు ఎడ్జీల్ వెలలు గిరాకివల్ల ఎక్కువగా నుండెను. బాగా కువెల కొద్దిగా పెరిగెను. ఇతర పారిశ్రామిక వాటాలు నూనెవాటాలు నిలుకడతో నుండెను. కాఫరు మందంగా నుండెను. తేయాకులు రబ్బరు వెలలు తగ్గెను. దక్షిణ అమెరికా వాటాల వెలలు మళ్ళీ స్థిరంగా నుండెను. వాల్ స్ట్రీటు వ్యాపారం బాగా సాగెను.

విదేశధరలు

(రూటరు ప్రత్యేకసర్విస్)

లండను వెండి బంగారు

	లండను, మార్చి 2:— కడపటిధర	నేటిధర
వెండి హాజరు	23-1/2	23-1/2
కాయిదా	23-1/2	23-1/2
కొన్నుబార్ బంగారు పా.	8.8-0	8-8-0

లండను స్టాక్‌మారకము

	లండను, మార్చి 2.— కడపటిధర	నేటిధర
సూపాయిపత్రములు 3½% పా	66/-	66/-
కాన్‌సోల్స్ 2½%	83-1/8	83 1/8
కన్వర్షనులోను 3½%	106-1/16	106-1/4
యుద్ధపత్రములు 3½	105-1/16	105-5/16
ఫండింగులోన్ 4%	115-1/4	115-3/8
ఎక్చెకరీబాండ్లు 4%	113/-	113/-
వార్టర్డ్ బ్యాంకు బి. ఎ. & సి.	4⅜	4⅛
ఈస్టరను బ్యాంకు తా	4¼	4¼
హాంగ్ కాంగ్ షాంగేబ్యాంకు	50½	50-1/2
నేషనల్ బ్యాంకు ఆఫ్ ఇండియా	23/-	22½

న్యూయార్కు- దూది

	న్యూయార్కు, మార్చి 2:— శనివారము క్లోజింగు	సోమవారము క్లోజింగు
మార్చి 1942	18.49/18.49	18.40/18.40
మే	18.65/18.66	18.56/18.56
జూలై	18.79/18.80	18.68/18 68
అక్టోబరు	18.87/18.87	18.77/18.77
డిసంబరు	18.91/18.91	18.81/18.81
జనవరి	18.94/18.94	18.84/18.84
మధ్యరకము హాజరు	20.24	20.19
July (Highest)	18.77 at	18.56
,, (Lowest)	18.62 at	11 52

న్యూయార్కు- మారకం

న్యూయార్కు, మార్చి 2:—
వెనుకటి ముగింపు నేటిముగింపు
టి టి. న్యూయార్కు లండనుమీద 4 03¾ 4.03⅝

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, మార్చి 2:—

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపు ధరలు క్రిందివిధముగా ఉన్నవి:—

	రు. అ. పై.
బోంబే (క్రొత్తఏప్రిల్-మే 1942)	190-8-0
,, జూలై-ఆగస్టు	200-12 0
ఉమ్రా (మార్చి-1942)	140-8-0
,, మే	150-8-0
,, (జూలై)	159-0 0
బెంగాల్ (మార్చి-1942)	124 8-
,, మే	130 8-0
,, జూలై	137-0-0
బ్రోచ్ ఏప్రిల్-మే అత్యధికధర	191 4-0
,, ,, అత్యల్ప ధర	185 8 0

దూదిధర మందంగా ప్రారంభమై చేరం లేనందున మరింత తగ్గి తరువాత కొంత అభివృద్ధిగాంచి ముగింపు వేళకు స్థిరంగా నుండెను.

వేరుసెనగలు

చెన్నపురి, మార్చి 3

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

మెషిన్‌పప్పు ఆఫీసురకం	28-8-0	
స్థానిక రకం		
వేరుసెనగనూనె(ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) వెల చెక్కురకం		
రోటరీ	66-0-0	67-0-0
ఎన్ఫెల్డ్		
టెంకాయనూనె కాండి పెనాంగ్ 500 పౌ గలది వెల		
కొలొంబో	89-0-0	90-0-0
ఆముదము (మిల్ డిలెవరి) ఎక్సుపెల్లరు		
ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం		స్టాకులేదు

చక్కెర ధరలు

పాళారీ		34-6-9
కాన్పూరు	33-12-9	34-4-9
ఉయ్యూరు		స్టాకులేదు
సామర్లకోట		34-0-9

బొంబాయి మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, మార్చి 2:—

బడ్జెటు సూచనలవల్ల షేర్ మార్కెటు వ్యాపారంలో యెక్కువ మార్పుకలుగలేదు. సెక్యూరిటీల వెలలు మాత్రం కొంత మందగించెను. ఫార్వర్డు సెక్షను వ్యాపారం తక్కువగా నుండెను. బ్యాంకు వాటాల వెలలు మందంగా నుండెను.

గవర్నమెంటు సెక్యూరిటీలు

2¾% 1948/52 91/0, 3% ఋణము 1942 95/-, 3% 1951/54 93/, 3% 1963-65 85-0 0 3½% వడ్డీ ప్రభుత్వపత్రములు 85/12, 3½% ఋణము 1947/50 96/-, 4% 1943 101-12-0 4% ఋణపత్రం 1960-70 99/0, 4½% 1955-60 104/-, 5% 1945-55 104/0, 3% 1946 97/-,

మిల్లుల వాటాలు

అహమ్మదాబాదు అడ్వాన్సు 233/12, బొంబాయి కలంకారి 1100/0, సెంట్రల్ ఇండియా 330/- సెంచరీ 350/-, కొలాబా 180/-, గోకాక్ 236/-, ఇండియన్ స్లీచింగ్ 178/-, కోహినూర్ 460, ఫోనిక్సు 400, షోలాపూరు 5000/-, సింప్లెక్సు 180/, స్వదేశి 375/-, విష్ణుమిల్లు మూడి 1442/9,

మిశ్రమములు

ఆల్‌కాక్ 475/-, బిలాపూర్ షుగర్ 218/-, బొంబాయి, బర్మా 225/- బొంబాయి బర్మా (క్రొత్తది) 72/8 బొంబాయి స్టీం 291/4, బొంబాయి టెలిఫోన్ బొంబాయిట్రామ్ 129/-, బ్రిటిష్ బర్మా పెట్రోల్ 1-2-0, సింధియా స్టీం 17/2, శివరాజ్‌పూరు 84-4-0, ఆంధ్రవల్లి 1600/- తాతా పవర్ 1405/0, తాతా హైడ్రో 148/-, తాతా స్టీల్ (డిఫర్డు) 1525/0, తాతా (ఆర్డినరి) 285/0, ప్రెమియర్ కన్‌స్ట్రక్షన్ 109/8, ఇండియన్ వరన్ అండ్ స్టీల్ 21/8, బర్మా కార్పొరేషన్ 1/10/0 ఇండియన్ కాపర్ 1/8/0, ఎలెక్ట్రిక్ అజ్మీరు12/10,బొంబాయిసుబర్బను 173/12.

సిమెంటు

అసోసియేటెడ్‌సిమెంటు కంపెని 160/- న్యూ ఇండియా ఇన్సురెన్సు 37-12-0 తాతా స్టీల్ 1-వ ఋణము 185/-
,, 2-వ ఋణము 103/8

బ్యాంకులు

సెంట్రల్ బ్యాంకు 36/4, ఇంపీరియల్ పూర్తిగా చెల్లించినది 1327/8, సగము చెల్లించినది 807/8, బ్యాంకు ఆఫ్ ఇండియా 129-0, రిజర్వు బ్యాంకు 97/-

మదరాసు మార్కెటు

స్వదేశీ మిల్లునూలుధరలు

మద్రాసు, మార్చి 2:—

జపాను పట్టువలె కనబడునూలు

(5 పౌనుల కట్ట)	రు. అ. పై.
34/2 నిప్పాన్ చలవరకం	10-4-0
34/2 కనుగ చలవరకం	12-0-0
34/2 నిప్పాన్ చలవరకం	18-0-0
జపాను రయాన్ నూలు (సింగిల్) (10 పౌనుల కట్ట)	150 (ఏ)
పూజి 19-8-0 (150 నెం. 1)	జోతి 20-8-0
జపాను రెయాన్ నూలు (డబుల్సు)	
2/120 నెమలి 35/8 స్టార్ ఎలి ఫెంటు	33/8
మధురమిల్లు నూలు 20 నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు	7-10-0
40 నెం. (5 పౌ॥కట్ట) బూడిదరంగు	5-9-0
50 నెం (5పౌనులు) బూడిదరంగు	7-14-0
80 నెం (5 పౌనులు)	9-8-0
(శోయంబర్తూరు మిల్లునూలు)	
మదరాసు ధరలు	
20½ బంబాడియా (10 పౌ॥ కట్ట)	7-3-0
40 నెం రంగవిలాస్ (10 పౌ)	10-2-0
40 నెం కామధేను (10 పౌ)	10-2-0
60 నెం పయనీరు (5 పౌ)	8-0-0
,, కోతారి ,, (1 వ రకం)	7-14-0
,, ఇతరరకాలు ,,	7-10-0 నుండి 8-0-0
80 నెం. పయనీరు (5 పౌనులు)	10-0 0
,, ఇతరరకాలు ,,	9-8-0
100 నెం పయనీరు ,,	13-12-0
,, ఇతరరకాలు ,,	12-8-0
28 నెం (10 పౌ)	9-4-0
30 నెం ,,	9-6-0
32 నెం ,,	9-8-0
,, వసంత ,,	

ఇత్తడి రాగిరేకుల ధరలు

మదరాసు, మార్చి 2:—

షీట్లో షీటల్‌షీట్స్ ఇ. సి. సి.	20 × 40
,, ,, (బారువ)	425-0-0
రాగిరేకులు	20 × 40 (బారువ) 450-0-0

కలకత్తా మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, మార్చి 2:—

కలకత్తా మార్కెటు యీవాళ మూయబడెను.

మదరాసు రేడియో

మదరాసు స్టేషను

(4-3-1942)

(వి యు. యు 211 మరియు 41-27 మీటర్లు) ఉదయం: 7-30 గం. తెలుగులో వార్తలు. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. సంగీతం లేదా వర్తమానవిషయాల ప్రసంగం. 8-0 గం. ఆంగ్లమున వార్తలు. 8-10 గం. శ్రీమతి వి. రాజం (వీణ) 8-45 గం. దుష్యన్ రికార్డులు. 9-0 గం. ముగింపు.

2 వ ప్రసారం. మధ్యాహ్నం 1-0 గం. శ్రీమతి వి. రాజం (వీణ) 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ యస్. వి. కృష్ణమూర్తి (గాత్రం) 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. తెలుగులో వార్తలు. 2-10 గం. హైస్కూళ్లకై ప్రసారం. 2 40 గం. ఫిలింపాటల రికార్డులు. 3-0 గం ముగింపు.

(211 మీటర్లు) సాయంకాలం: 4-0 గం. స్త్రీలకై ప్రసారం (ఇంగ్లీషు) 4-30 గం. యూరోపియను సంగీత పురికార్డులు 5-0 గం. శ్రీ గుంటూరు నాగులు(నాగస్వరం) 5-45 గం. శ్రీ కే. ఆనంతాచారి (గాత్రం) 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. శ్రీమతి సుశీల (గాత్రం) 6-30 గం. శ్రీ గుంటూరు నాగులు (నాగస్వరం) 7-0 గం. శిల్పశాస్త్రం గూర్చి తమిళ ప్రసంగం. 7-10 గం. శ్రీ కే. ఆనంతాచారి (గాత్రం) 7-25 గం. వాణిజ్యవార్తలు. 7-30 గం. తెలుగులో వార్తలు. 7-45 గం. తమిళమున వార్తలు. 8-0 గం. "నారదుడు" తమిళ టాకీనాటకం. 9-0 గం. యుద్ధసహాయ్యయత్నంగూర్చి ప్రసంగం. 9-10 గం. గ్రామఫోను రికార్డులు. 9-15 గం. స్థానికవార్తలు, ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం యూరోపియను సంగీతం. 9-55 గం. బి. బి సి. ప్రసార శ్రవణం. 10-0 గం. యూరోపియను సంగీతపు రికార్డులు. 10-30 ముగింపు

(60-98 మీటర్లు) సాయం: 4-0 గం. నుండి 5-45 గం.వరకు 211 మీటర్లలోవలె. 5-45 గం. విరామం.

(87.34 మీటర్లు) సా. 6-0 గం. నుండి 6-5 గం. వరకు 211 మీటర్లలోవలె. 6-5 గం. కన్నడమున వార్తలు. 6-15 గం. గ్రామీయులకై ప్రసారం(తెలుగు)ఎల్లిపోయినాడు గ్రామ్యగీతం. పశువుల సామాన్య అంటువ్యాధులు గూర్చి - యస్. జేకబ్ ప్రసంగం. వర్తమానవిషయాల ప్రసంగం, మార్కెటు ధరలు. 6-45 గం. నుండి 7-45 గం. వరకు 211 మీటర్లలోవలె. 7-45 గం. జగదీశఫిలింసు ఆర్కెస్ట్రా(రికార్డు)8-0 గం. నుండి 9-30 గం. వరకు 211 మీటర్లలోవలె. 9-30 గం. శ్రీమతి సుశీల (గాత్రం) 10-0 గం. గ్రామఫోను రికార్డులు 10-30 గం. ముగింపు.

* * *

తిరుచినాపల్లి స్టేషను

1. వ ప్రసారం. (396 మీటర్లు) ఉదయం 7-30 గం. సంగీతం. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. ఋష్యశృంగరు రికార్డులు. 8-0 గం. ఆంగ్లమున వార్తలు. 8-10 గం. భక్తిగీతాల రికార్డులు. 8-30 గం. శ్రీ ఏ. భాస్కరరావు (గాత్రం) 9-0 గం. ముగింపు.

2-వ ప్రసారము మధ్యా: 1-30 గం. ఫిలింపాటల రికార్డులు. 1 30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ ఏ. భాస్కరరావు (గాత్రం) 2-0 గం. తమిళమున వార్తలు 2-5 గం. విద్యావిషయిక ప్రసారం. 2-30 గం. ముగింపు.

3-వ ప్రసారం. సాయంకాలం: 5-0 గం. శ్రీమతి టి. ఆర్. నవనీతం (మురళి) 5-45 గం. సంగీతపాఠం. 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. గ్రామీయులకై ప్రసారం. 6-30 గం. శ్రీ సాత్తూరు ఏ. జి. సుబ్రహ్మణ్యం (గాత్రం) 7-0 గం. తమిళమున వార్తలు. 7-30 గం. ప్రకటనలు, వార్తలు. 7-45 గం. తమిళమున వార్తలు. 8-0 గం. యూనివర్సిటీలకై ప్రసారం. 8-15 గం. శ్రీమతి టి. ఆర్. నవనీతం (మురళి) 8-45 గం. శ్రీ సాత్తూరు ఏ. జి. సుబ్రహ్మణ్యం (గాత్రం) 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. గ్రామఫోను రికార్డులు. 9-55 గం. బి. బి. సి. ప్రసార శ్రవణం. 10-0 గం. ముగింపు.

కొలంబో రబ్బరు

కొలంబో, మార్చి 2:—

నేడు రబ్బరువెల షీట్ 54½ సెంట్లు	
క్రేప్ 55	,,
శనివారంనాటి ముగింపు వెలలు అవే,	

సింహళపు పంటలు

కొబ్బెర (బారువ 1-కి)	రూ. 44/25
కొబ్బెరనూనె (యఫ్. ఓ. బి. టన్ను 1-కి)	రూ. 540/00
(నామకం)	(అ. ప్రె)

బొంబాయి పంటలు

బొంబాయి, మార్చి 2:—

గోధుమలు	(మే)	రూ 7-3 0
అవిశెగింజలు	(మే)	రూ 9-0-3
వేరుసెనగలు	(ఫిబ్ర)	రూ 42-14 0
		(అ. ప్రె.)

కొన్వాయిపై యూబోటుదాడి

అట్లాంటిక్ నడిమధ్య నావల నష్టము

న్యూయార్కు, మార్చి 2:—

అట్లాంటిక్ మహాసముద్ర మధ్యభాగమున ఒక కొన్వాయిపై యూబోట్లు జరిపిన దాడి ఫలితంగా, బహుశా ఆ కొన్వాయిలోని 6 నావలకు ఎక్కువగా, 9 నావలకు మించకుండా నష్టమై యుండవచ్చును. అని నాలుగు మిత్రమండలి నావలలో మిగిలినవారు కెనడా తూర్పుకోస్తారేవుకు చేరిన తర్వాత తెలిపిరి. వారిని రక్షకనావలు తెచ్చినవి.

ఒక టాంకరు (పెట్రోలునావ) మునిగిపోయినరాత్రియే 7 నావలకు టార్పెడోలు తగిలినవని ఆ టాంకరులో మిగిలిన ఒకడు చెప్పెను. మరునాటి ఉదయం మరి రెండు నావలకు దెబ్బ తగిలినది. చుట్టుప్రక్కల అయిదు యూబోట్లుండినట్లు పరిశోధనాయంత్రము సూచించెను. 3 టాంకర్లు, ఒక సామగ్రినావనుండి మొత్తం 111 మంది రక్షింపబడిరి. కొంతమందిని యుద్ధపెడుస్టేట్సు యుద్ధనావ ఒకటి ఎత్తించుకొన్నది. తక్కినవారిని ఒక వర్తకనావ రక్షించినది. ఒక నావలోని 42 మంది ఉత్తర ఐర్లండులోని బెల్ఫాస్టుకు చెందినవారున్నూ, మరొకనావలోని 39 మంది యెక్కువగా వార్వేవారున్నూ, పూర్తిగా రక్షించబడిరి. మరొకనావలోని 49 మందిలో 11 మంది మాత్రమే మిగిలిరి. నాలుగవ నావలో 20 మంది నష్టపోరి. 19 మంది రక్షింపబడిరి. జర్మను జలాంతర్గాములు "బ్రిటిషు నౌకాదళమునంతా ముంచగలన్ టార్పెడోలను ,,ప్రయోగించినవి", ఎనిమిది నావలు మునిగియుండును, అని మరికొందరు నావికులు చెప్పిరి.

కొన్వాయిలో ప్రత్యేకంగా ఒక రక్షక నావయుండెను. నావలు మునిగినట్లయిన అందులోనివారిని రక్షించుటకు ఆనావ ఉపయోగింపబడెను. అది త్వరగానడిచే బ్రిటిషుకోస్తా నావ. టార్పెడోచేయబడిన మూడునావల నుండి ఆనావ 93 మందిని రక్షించినది. "ఈ యుద్ధంలో బ్రిటిషు వర్తకనౌకాదళమువారు చేసిన అద్భుత సాహసకార్యాలలో ఇది ఒకటి" యని ఒక రక్షితుడు తెలిపెను. ఒక నావకు నాలుగుటార్పెడోలు తగిలినసమయమున ఆరక్షకనావ నూరుగజాలదూరముననే ధైర్యంగానిలిచినది. నాలుగోటార్పెడో తగిలిన మీద టనావను త్యజించినమీదటకూడ రక్షకనావ అక్కడవచ్చినది. దానికికూడ టార్పెడో ఏమిమిషనైనా తగులుతుందని నేను అనుకొన్నాను. ఈ రక్షకనావలలోని వారు గొప్పహీరోలు - అని ఒకనావికుడు చెప్పెను.

ఇంగ్లీషు ఛానెలులో నౌకాఘర్షణ

శత్రు టాంకరుకు దెబ్బతగిలెను

లండను, మార్చి 2:—

ఆదివారం రాత్రి ఇంగ్లీషు ఛానెలులో శత్రుటాంకర్లను రక్షించుచుండిన నావలకును బ్రిటిషు మోటారు టార్పెడో బోట్లకును ఘర్షణ జరిగినట్లు అడ్మిరాల్టీ ప్రకటన తెలిపినది.

బ్రిటిషునావలు శత్రుకొన్వాయిపై దెబ్బతీసి, ఒక టాంకరుకు టార్పెడో తగిలించిన వి. దానికి మరొక టార్పెడో కూడ తగిలియుండవచ్చును. శత్రు రక్షణ నావలు బ్రిటిషు బలములను తీవ్రంగా ఎదిరించినవి. బ్రిటిషు బలములపై శత్రు తీర ఫిరంగులుకూడ ప్రయోగింపబడినవి కాని నష్టంలేదు. ఒక్క మోటారు టార్పెడో బోటుకు మాత్రం స్వల్పనష్టం కలిగినది. తర్వాత ఒక శత్రుటాంకర్ చుట్టూ అనేక చిన్న నావలు రక్షణగా నుండగా కొట్టుకొనిపోవుచున్నట్లు కనిపించెను. దానిపై రెండవ దాడిప్రారంభింపబడెను. కాని, అకస్మాత్తుగా మంచుపొగ వ్యాపించుటవల్ల ఆ టాంకరు ఎక్కడుండేది తెలుసుకొన వీలు లేకపోయెను. శత్రునావలకొరకు వెదకుచుండగా, బ్రిటిషుదాడి నావలు చిన్న శత్రునావలతో తలపడినవి. కొద్దినేపు జరిగిన ఘర్షణలలో శత్రువుకు ఎంతనష్టం కలిగించబడినో తెలుసుకొన వీలుకాలేదు. బ్రిటిషు బలములకు జననష్టం కలుగలేదు. ఒక్క మోటారు టార్పెడో పడవ మాత్రమే కొద్దిగా పాడయినది.

ఫిల్లీ, మార్చి 2:—

డి. ఎన్. సేనానాయకుగారు, సిలోను వ్యవసాయపు మంత్రి నేడు ఫిల్లీ వచ్చి ఇండియా ప్రభుత్వంతో 'సింహళమునకు ఆహార పదార్థములు' గూర్చి చర్చించెదరు.

(అ. ప్రె)

బెన్నెటుగారి నాయకత్వం

ఆస్ట్రేలియా ప్రధాని ప్రశంస

మెల్బోర్న్, మార్చి 2:—

సింగపూరునుండి ఆస్ట్రేలియను సర్వసేనాని యగు గార్డన్ బెన్నెటుగారు ఆస్ట్రేలియాకువచ్చి ప్రధానితో సింగపూరుయుద్ధమును గురించి వివరములు తెలిపించిరి.

ప్రధాని కర్టిను గారు రిట్లు ప్రకటించిరి:—

"బెన్నెటుగారి సేనలు గొప్పపౌరుషమును కనబరచినవి. బెన్నెటుగారి నాయకత్వము అమోఘము. సైనికులతోకూడ వారుకూడ చివ్వరివరకు సింగపూరులో ఉండిరి. జపాను వారికి లొంగిపోయి, తదనంతరము రహస్యముగా విడిపోయిరి."

నార్వేలో బిషప్పుల రాజీనామా

నాజీలతో ప్రభుత్వం తోడ్పడుమన్నందుకు అసమ్మతి

లండను, మార్చి 2:—

ఒక స్టాక్‌హోము వార్త ప్రకారం నార్వేలో అన్ని బిషప్పులు రాజీనామా నిచ్చారని తెలిసెను. క్విస్లింగు ప్రభుత్వం నాజీలతో తోడ్పడుమన్నందుకు అసమ్మతిని ప్రకటించుటకు బిషప్పులు రాజీనామాలిచ్చిరి. నార్వేయందుగల మత శాఖ యంతయు యీకార్యమున బిషప్పులకుచేయూత యిచ్చునట్లు తెలిపియున్నది.

— క్రొత్తసంవత్సరపు ఉచిత కానుక —
ఒక దివ్యమైన రవివర్మ కాలెండరు.
శ్రీ రఘునందన లేక శ్రీ దత్తాత్రేయ
శాండల్, వేప, రోజ్ ఒక్కొక్క కేక్ కల్గియున్న
కేరళ కాంబినేషన్ సబ్బు
ఒక ప్యాకట్‌ను కొనువారికి ఉచితముగా ఇవ్వబడును.
— వ్యాపారులందరివద్ద దొరకును —
ఈ బహుమతి కొలది దినములవరకు మాత్రమే యుండును.
కేరళసోప్ ఇన్‌స్టిట్యూట్, కాలికట్.

Wanted
CLERKS
AND STOREMEN...

Fine opportunities occur in the Army for Clerks and Storemen.
Minimum pay all grades Rs. 60 p.m. rising in certain cases to Rs. 300 p.m. plus free Food, Clothing and Accommodation, where admissible. Generous expatriation allowance for overseas service.
Rapid promotion possible for efficient men with considerable increases in pay.
INITIAL TERMS OF SERVICE
Duration of War and up to 12 months thereafter subject to proviso that individual's services are so long required.
All candidates must be prepared to serve Overseas if required to do so.
QUALIFICATIONS
Age 17½ to 41 years—Physically fit.
Matriculates or men up to Matriculate standard.
Able to read English and write it legibly.
Previous office experience and ability to use a typewriter desirable.

APPLY

Assistant Technical Recruiting Officer,
Pudupet Lines, Pudupet, Mount Road P. O., Madras.
Technical Recruiting Officer, Cornwalis Barracks, Trinity Road, Bangalore.
Deputy Technical Recruiting Officer, Trichy Road, Coimbatore.

9" × 2 cols. Job 359

చెవుడు

"చెవుడు పోగొట్టునది" చెవుడుగాని, చెవికిసంబంధించిన మరి యేజబ్బయినగాని పోగొట్టునట్టి ఒక గొప్ప అద్భుతమైన క్రొత్తమందు. ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిస్సంశయముగాపోవును. చెవిటివారు స్వచ్ఛముగావిందురు. చెవుడు కొంచెమైనను, ఎక్కువగా నున్నను, పూర్తిచెవుడైనను, తీరని చెవుడైనను, జ్వరమువలనగాని, నరములబలహీనతవలనగాని గొంతునపలనగాని, ముక్కుమరియే ఇతర అవయవములవల్లగాని కలిగిన చెవుడైనను అనుమానములేకుండ మానును, చీముకారుటకూడ ఆగును. మరియు వినికిడిశక్తి శాశ్వతముగ నుండును. ఈఔషధముచే వేనకువేలు చెవిటివారు బాగుగా వినగల్గుచున్నారు ధర రు. 5 పోస్టేజి అ. 9.
ఏజంట్లు:—అప్పా అండు కంపెనీ, 286, వైనాబజారు రోడ్డు, మద్రాసు.

జావా ఉత్తరకోస్తా

600 మైళ్లపొడుగున యుద్ధరంగము

బటేవియాలో శత్రువుకు ఏమియుచిక్కకుండ ముందుజాగ్రత్త

మరొక శత్రుయుద్ధనావల సమూహము జావాకు బయలుదేరుట

బండాంగ మార్చి 2 —

జావా ఉత్తరకోస్తాలో పశ్చిమ అగ్రమునుండి తూర్పున సొరబయాకు అవతలి రకు 600 మైళ్లు పొడుగున కొప్పసముద్రం మున్నది దీని వెడల్పు 35 మైళ్లు. ఈ స్థలము యావత్తు ఇప్పుడు యుద్ధరంగముగా మారినది.

మరియొక యుద్ధనావల సమూహము

లండను, మార్చి 2:—

ఇదివరకువచ్చిన శత్రుయుద్ధనావలుగాక, మరియొక శత్రుయుద్ధనావల సమూహ జావా పంకకు వచ్చుచుండగా, కోటల ఆకారమున నుండు పెద్ద అమెరికను విమానములు దానిని అటకాయించుటకు బయలుదేరెను.

బటేవియాలో ముందుజాగ్రత

బటేవియా, మార్చి 2:—

డచ్ ఈస్టిండీసు ముఖ్యపట్టణమగు బటేవియా, జావా ఉత్తరకోస్తా పశ్చిమభాగములోనున్నది. ఈ పట్టణమున సైనికులకు జపానుసేనలు దాడివెడల లేదుకాని శత్రువు దాడివెడలి పట్టణమును ఆక్రమించు పరిస్థితి ఏర్పడినను క్రొవ్వుకు ఏమియు దొరకకుండ, పనికివచ్చు వస్తువులు కాయములను యావత్తును డచ్ అధికారులు ధ్వంసముచేసిరి.

టాంకులను కొనివచ్చు శత్రునావలను ముంచుట

జావా ఉత్తరకోస్తాలో ట్యూబాను రెండు బాంగులమధ్య సైనికులను కొనివచ్చు ఇరువది నావలు కనుపించెను. వాటినుండి దిగిన చిన్నపడవలలో తీరమువంకకు చేరయత్నించుచున్న జపాను సైనికులను చాలా మందిని డచ్ విమానములు బాంబులు మరఫిరంగిగుండ్లు ప్రయోగించి ముంచివేసెనని డచ్ ప్రకటన తెలుపుచున్నది ఈ నావలలో సైనికులతోపాటు భూమిమీద పోరుటకు అవసరమగు టాంకులుండెను. ఈ టాంకులన్నిటికి ముణి యుండును. జపానువారు తీరమునకు చేర్చుకలిగిన కొన్ని టాంకులను డచ్ సైనికులు మరఫిరంగిగుండ్లతో ధ్వంసముచేసిరి.

జపాను విజృంభణము సామాన్యముగా లేదు

రాయిటరు విలేఖరి ఇట్లు వ్రాయుచున్నాడు:—

"జావాతీరమునకు వచ్చుచున్న జపాను సైనికులసంఖ్యను బట్టి చూచినను, వారికి గలటాంకులు మొదలగు పరికరముల బాహుళ్యమును బట్టిచూచినను, జావా యుద్ధమును చాలా త్వరలో ముగించుటకు జపాను సకల సన్నాహముతో వచ్చినదని స్పష్టపడగలదు

జపానువారి ధైర్యము

జావా సముద్రము చాలా ఇరుకైనను, దానిని మిత్రమండలి యుద్ధనావలు కాపుకాయుచున్నను జపానువారు సైనికులను సెక్కించుకొని ఆ సముద్రముండు జావా తీరమున సైనికులను దింపుటకు కారణము జావాలో మిత్రమండలికి తగినన్ని విమానములు లేకపోవుటే ఇప్పటికన్న రెండింతల విమానములున్నచో ఈ సైనిక నావలను మిత్రమండలివారు ముంచివేసి జావాలో ఒక్క శత్రుసైనికు నైనను అడుగుపెట్టనిచ్చెడివారు కారు. శత్రువు నేలు సామగ్రితో దిగుచున్న రేవులలో సామగ్రిని దింపుటకు తగిన సౌకర్యములులేవు. శత్రు సేనలు ఒకచోట దిగి అచ్చట తగిన ఏర్పాట్లు చేసికొని ముందుకు పోవుటలేదు. విచ్చలవిడిగా ముందుకుపోవుచున్నారు.

శత్రువు పెద్దసేనను దింపెను

ఇంతి స్వేచ్ఛను కారణము వారిని హింసించుటకు తగినన్ని విమానములు మిత్రమండలివారి చేతిలో లేకపోవుటే. ఉన్నకొలది విమానములతో మిత్రమండలి సైమానికులు అద్భుతమగు పరాక్రమము కనబరచిరి. కాని వారికి కావలసినన్ని విమానములు లేకపోవుటవల్ల, శత్రుసైనికులు అత్యధికసంఖ్యగా జావాతీరములో దిగకుండ నివారింపజాలకపోయిరి.

నిన్న జావా ఉత్తరకోస్తాలో గ్రొత్తస్థలములో శత్రుసైనికులు దిగినట్లులేదు.

శత్రువిమానములు కనుపించుటలేదు

జావాలో ఇంతవరకు మిత్రమండలి విమానములు జపానుసైనికులపై బాంబులువేయుటే కనుపించుచున్నదిగాని, జావాలోదిగిన జపానుసేనలకు సహాయముగా శత్రువిమానములు రాలేదు. జావాలో శత్రువిమాన సంరంభము లేదనే చెప్పవచ్చును. ఒక్క బండంగులో మాత్రము శత్రువిమానములు పొడచూపెనుగాని విమాన విధ్వంసకఫిరంగులు ప్రేలగానే అవి చెడలిపోయెను.

డచ్ ప్రకటన

శత్రువుతో యుద్ధము సంక్షిప్తికరముగా కొనసాగుచున్నదని డచ్ ప్రకటన తెలుపుచున్నదిగాని వివరములు తెరిచించుటకు ప్రస్తుతము వీలులేదనుచున్నది.

జావా సముద్రము తూర్పుభాగములో ఒక డచ్ మోటారు టార్పెడోబోటు జపాను నావల గుంపుకు నాయకత్వము వహించుచున్న ఒక నావను ముంచివేసెను.

బ్రిటిషు సేనలు పోరుచున్నవి

జావాలో డచ్ సేనలతోపాటు బ్రిటిషు సేనలు గూడ పోరుచున్నవి.

ఒక డచ్ వైమానికుడు కావలెనని తన విమానమును ఒక జపాను విమానముతో డీకొట్టించెను. జపాను విమానముతోపాటు తన విమానము కూడ కూలుచుండగా దానినిబట్టి ఆకాశగోడుగుద్వారా నేలకుదిగి సురక్షితముగా బయటపడెను.

సొరబయా నౌకాశ్రయ విధ్వంసమునకు సంసిద్ధత

బటేవియాలోవలె సమరాంగసొరబయా షెరిబాసులలోగూడ శత్రువుకు వుపయోగపడు ప్యాక్టరీలు వంతెనలు రోడ్లు రైల్వేలు రేవులు నాశనముచేయుటకై ప్రత్యేక డచ్ దళములు సిద్ధముగానున్నవి. శత్రువుకు సులభముగా వశమగునని తెలచిన స్థలములలో ఇట్టి నాటిని ఇదివరకే ప్రేల్చివేసిరి. ఆ మందులు పొగలు ఇంకను గోచరమగుచున్నవి.

జపాను సేనకు విపరీతమగునష్టము

జపాను సైనికులు వేలకొలదిమంది మరణించుచున్నారు. వారుపయోగించు టాంకులు శకటములు వందలకొలది పొడియగుచున్నవి. కాని నష్టమునకు జపానుసైనికులు వెఱచువారుకారు. ఒక గుంపు మసికాగానే ఇంకొకగుంపు తయారుగా ముందుకు వచ్చుచున్నది.

జావాను రెండుగాచీల్చు ప్రయత్నము సాగలేదు

జపానువారి పురోగమనము బాగా కొనసాగినది. బండాంగుకు 40 మైళ్లదూరమునున్న సోబాంగులో జావా ఉత్తరకోస్తా మధ్యభాగములో ఇంద్రమాయూనుండి బయలుదేరిన జపానుసేన ఇచ్చటికి వచ్చినది. సోబాంగునుండి బయలుదేరు కొండలపంక్తులు జావా మధ్యభాగమువరకు విస్తరించియున్నవి. ఇచ్చటకువచ్చిన జపానుసేన ఒంటరిగా చిక్కుపడిపోయినది గనుక క్రమముగా దానిని సంహరించవచ్చును. ఈ సేన సోబాంగునుండి దక్షిణముగా ఎక్కువదూరము త్రోసికొనిరాలేదు. ఉత్తరకోస్తాలో ఇంద్రమాయూనుండి దక్షిణకోస్తావరకు జపానువారాక్రమించినయెడల జావా పడమటిభాగమునుండి జావా తూర్పుభాగమును విడగొట్టినట్లగును. ఈ శత్రుప్రయత్నము అంతసులభముగా కొనసాగునదికాదు. జపాన్ సేనలు జావాలోదిగినచోట్లలో నిలువద్రొక్కుకొని పర్వసంపద్రముగా నున్నవి. ప్రస్తుతము శత్రువుతో కొద్దిపాటిపోరాటమే సాగించుచున్నవి. డచ్ సేనలకు ఎంత బలమున్నదో సూచనగా తెలిపినొనుటయే ఇట్లు చేయుటలో ఉద్దేశ్యము. త్వరలో పెద్దఎత్తున భీషణమగు సమరము సాగించగలవు.

డచ్ టాంకుల ప్రతిఘటనము

జావా ఉత్తరకోస్తానుండి దక్షిణకోస్తావరకు జపానువారు అడ్డుకట్టకుండ డచ్ టాంకులుశకటములు ప్రశస్తముగా నిరోధించుచున్నవని రాయిటరు విలేఖరి స్వయముగా చూచి వ్రాసిన వృత్తాంతములో కలదు.

జపానువారొకచోట తుపాకిగుండ్లు ప్రేల్చుచు ముందుకువచ్చి డచ్ సైనికులు గుండ్లు ప్రేల్చగానే వెనకకు పారిపోయిరి. గొప్ప డచ్ సేన అచ్చటనున్నదని అనుకొనిరి కాని తర్వాత ధైర్యము చిక్కబట్టుకొని చిన్న చిన్న జట్లుగా ముందుకువచ్చి డచ్ సైనికులను తొలగెను వెనకకు నెట్టివేసిరి.

యుద్ధము జరుగుచున్న ఒకచోట పారులెవ్వరును కనబడలేదు. యుద్ధమొనరించునపుడు మధ్యగా పౌరజనము ఇటు అటు తిరుగుచుండిన ఆటంకమేర్పడునని భయపడి వారి నందరిని అచ్చటినుండి అదివరకే అధికారులు పంపివేసిరి.

మిత్రమండలి విమానములు (డచ్ బ్రిటిషు అమెరికను విమానములు) జపానువారు దిగిన స్థలములపై బాంబులు గ్రమ్మరించి మరల బాంబుల కొఱకై వచ్చుచున్నవి. ఒక్క మారైనను విశ్రమించుటలేదు.

చాలా గ్రామములలో ప్రజల జీవితము యథాప్రకారముగా సాగిపోవుచున్నది. ఒడిదుడుకులులేవు. స్త్రీపురుషులు ఖుషాసాగా పెన్నిస్ ఆడుకొనుచున్నారు.

మాల్టాపై అత్యుగ్రమైన దాడి

దినమంతా శత్రుబాంబర్లు వచ్చుచునే యుండినవి

సివిలియనుఆస్తికి నష్టంకలిగెను

లండన్, మార్చి 2:—

నిన్న మాల్టాపైజరిగిన విమానదాడి డిసెంబరు తర్వాత జరిగిన అన్నిటికంటె దారుణంగానుండెను. ఉదయం చిన్నదాడితో శత్రుచర్య ప్రారంభమైనది. మిట్టమధ్యాహ్నానికి అసలు దాడి జరిగినది. సాయంత్రం వరకు శత్రువిమానములు అలలుఅలలుగా వచ్చుచుండినవి. సైనికజనహాని లెక్కచేయదగినదిగా గలదు. కాని సివిలియనుఆస్తి చాలానష్టమైంది.

వివరములు

ఈ క్రింది వివరములు తెలుపబడినవి:— జర్మనువిమానదళము డిసెంబరులో సిసిలీకి తిరిగి వచ్చిన తర్వాత, ఇంత ఉగ్రమైన మెరుపుదాడి జరిగియుండలేదు. అది ఆదివారం ఉదయం 7-30గంటలకు ప్రారంభమైనది భగవత్కైంకర్యానికి వినియోగించవలసిన ప్రత్యేకింపబడిన ఆ ఉదయమంతా జర్మన్ పోరాటవిమానములు అలలు అలలుగా వచ్చి, బ్రిటిషు రక్షణ పోరాటవిమానములను అలయింపజేయుటకుగాను ఎడతెగనివిహారములు జరిపినవి. కాని బ్రిటిషుఫైటర్లు వాటినికొంత బలికొన్నవి. మధ్యాహ్నభోజనసమయమున పెద్ద దాడి జరిగినది. అప్పటినుండి బ్రిటిషు ఫైటర్లు పైన తిరుగుచూ, నాజీవైమానికులను చీకాకుపరచుచుండెను.

విమానఘ్న శతఘ్నిదళములు నిరంతరం పనిచేయుచు, ఆకాశమంతా అగ్నిగోళములు పేలుళ్లతో నింపివేయుచుండెను. వాటిమధ్యన శత్రుబాంబర్లు గురిగా బాంబులను తగిలించలేకపోయినవి. మిలిటరినష్టం లెక్కసేయదగినదికాదు. కాని ఒకచర్చికి ఒక నివాసభాగమునకు బాంబులుతగిలినవి. అయినను జనహాని స్వల్పమే. రెండు జర్మనుబాంబర్లకు ఒక పోరాటవిమానమునకు చాలాతీవ్రంగా దెబ్బతగిలినది. అందువల్ల అవి స్వస్థానంచేరియుండజాలవు. ఇతర అనేక శత్రువిమానాలకుకూడ దెబ్బతగిలినది.

ఫిబ్రవరిమాసంలో రాత్రివేళ 97 సార్లు, పగలు 56 సార్లు మాల్టాపై బాంబుల దాడి జరిగినది. విమానఘ్నశతఘ్నులు తొమ్మిది శత్రువిమానములను కూల్చినవి. మరి రెంటిని బహుశాకూల్చియుండవచ్చును. హరికేనులు ఆకాశంలో అయిదింటిని కూల్చినవి మరి తొమ్మిదింటిని కూడ అవి బహుశా కూల్చియుండవచ్చును.

జర్మను ప్రకటన

బర్లిను, మార్చి 2:—

జర్మనుబాంబర్లు పోరాటవిమాన రక్షణ క్రింద వెళ్లి మాల్టాలోని లావాలీటాపై బాంబులువేసినవి. ఆదివారంరాత్రి ఇంగ్లీషుఛానెలులో బ్రిటిషు మోటారు టార్పెడోబోట్లు ఒక స్టీమరుపై దాడి జరుపయత్నించినవి. ఒక జర్మను యూబోటు ఒక బ్రిటిషు మోటారుటార్పెడో బోటును ముంచినది. అని జర్మనుహైకమాండు ప్రకటన తెలిపినది.

లిబియా యుద్ధం

శత్రుదళం వెనకకుతగ్గుట

కైరో, మార్చి 2:—

బ్రిటిషుసైన్య ప్రధాన స్థానంవారు పోమవారంనాడిట్లు ప్రకటించిరి:—

"మెకిలీ తూర్పుప్రాంతమున ఒక చిన్న శత్రువాహిని కనిపించినది. మనం శతఘ్నులను బాంబుచేయగానే అది వెనకకు తగ్గినది. మరి చెప్పదగిన విశేషమేమీలేదు."

రోము ప్రకటన

సైరేనైకారంగమున గస్తీదళసంచలనము జరిగినదని ఇటాలియను అధికార ప్రకటన తెలిపినది. నిన్నమాల్టాపై పదే పదే విమానదాడులు జరిపినట్లును, టిపాలీపై ఆదివారంరాత్రి బ్రిటిషు విమానములు వేసిన కొద్దిబాంబులవల్ల కలిగిన నష్టం ముఖ్యమైనదికాదనీ ఆప్రకటన తెలిపినది.

అయోస్టా ప్రభువు దేహస్థితి

పైరోబి మార్చి 2:—

క్షయవ్యాధితో జబ్బుగానున్న అబిసీనియా మాజీ వైస్రాయ్ అయోస్టా ప్రభువు దేహస్థితి చాలా క్షీణించిపోతున్నది.

జావాలో విద్రోహులు లేరు

జావాలో శత్రువుయొక్క ఏజెంట్లుగాని, శత్రువుపట్ల అభిమానము గలవారుగాని ఎవ్వరు లేకపోవుట గొప్ప విశేషము. యుద్ధరంగమునకుపోవు డచ్ సేనలను ప్రజలు పుష్పమాలలచే అలంకరించి పంపుచున్నారు.

టాంజ్జోన్ ప్రియోకపైన జపాను విమానదాడివల్ల ఒకనికి గాయముతగిలెను. ఒక శత్రువిమానము ఫిరంగిగురికి సముద్రములో పడి, సముద్రములోనున్న ఒక మందుగనికి ఢొట్టుకొని పెయ్యిప్రక్కలైనది.

రష్యాయుద్ధం

—(౫)—

స్టారయారస్సాలో నిలబడుటకు జర్మను యత్నం

లెనిన్‌గ్రాడు రంగమున సోవియటు పురోగమనము

సెబాస్టపోలువద్ద జర్మనులు పారిపోవుట

లండను, మార్చి 2:—

మాస్కోనుండి రాయిటరు ప్రత్యేక విలేఖరి ఇటు తెలుపుచున్నాడు:—

రమ్యనులు చుట్టివేసిన 16వ జర్మన్ సైన్యము స్టారయారస్సా పట్టణంలోనే నిలబడి పోరాడుటకు పడివడిగా యత్నములు జరుగుచున్నదని ఇక్కడికి వార్తలు వచ్చినవి. సాయుధమైన ఆ పట్టణంలో జర్మనులు దుర్గములను ఏర్పరచుచున్నారు. 30 సోవియటు గ్రామములలోని ప్రజలచేత వెట్టిచాకిరి చేయించుచున్నారు. ఇంతలో వలలోచిక్కియున్న జర్మనుసైన్యంపై సోవియటువిజృంభణజయప్రదంగా సాగుచున్నది. 8 మార్గాలుకలియు ఒక ముఖ్యకూడలిలో మూడుగ్రామాలను పట్టుకొనిరి. ఆస్థలమున శత్రువు దిట్టంగా రక్షణలను ఏర్పాటుచేసి యుండెను. ఫిరంగిగుండ్లు, కందకాలను సోవియటు శతఘ్నులు తుత్తునియలు చేయుచున్నవి. స్టారయా రస్సానుండి పారివచ్చిన ప్రజలు జర్మనులు ప్రజలను భీతాహతపరచుచున్నారనిన్నీ, అన్ని పెద్దవీధులలో ఉరికంబములను పెట్టియున్నారనిన్నీ, ఎట్టి చిన్న నేరాలకైనా కాల్చి చంపుచున్నారనిన్నీ చెప్పినారు

దక్షిణరంగవిజయము

దక్షిణరంగమున జర్మను 257వ, 85వ రైఫిల్ డివిజనులకు టిమంషెంకో సేనాని బలములు అమితనష్టం కలిగించినవి. వీటిలో ఒకదానిని మరొక ప్రాంతమునుండి, రెండవదానిని వెనకనుండి ఇటీవలనే రప్పించిరి.

ఈ విజయమేగాక, దక్షిణమునుండి వచ్చిన ముఖ్యవార్త ఏమనగా, అక్కడ మంచుకరగ ప్రారంభించినది. గత కొద్ది దినాలనుండి వర్షం అమితంగా కురియుచున్నది. మంచుపొగ ఎక్కువగానున్నది అని. కాని అప్పుడే వసంతం వచ్చినదని అనడానికి లేదు. ఈకాలంలో మంచు కరగిన తర్వాత మళ్లీ కొన్నాళ్లు దట్టమైన మంచువానకురుస్తుంది. ఇప్పుడుమాత్రం నేల మెత్తగా, రస్తాలలో నీరు నిండియున్నందున నడచుట కష్టం. అయినను రమ్యన్లు ఎట్టిస్థితిలోనైనా నడవ నేర్చుకొన్నారు. అవసరమైతే ఫిరంగులనుకూడ లాగుతారు.

లెనిన్‌గ్రాడుప్రాంతమున తీవ్రమైన పోరాటము

మాస్కో, మార్చి 2:—

లెనిన్‌గ్రాడు చుట్టుప్రక్కల తీవ్రమైన పోరాటం జరుగుట, సెబాస్టపోలురంగమున, మాస్కోరంగమున సోవియటుసేనలు చురుకుగా వ్యవహరించుటనుగురించి రెడ్‌స్టార్ పత్రికకు వివిధరంగములనుండి వార్తలు వచ్చినవి.

లెనిన్‌గ్రాడు ప్రాంతమున గత మూడు దినములలో యుద్ధం మరీదారుణంగా జరిగినది. సోవియటు ఆశ్వికబలము జర్మను వెనకభాగమునకు చొచ్చుకొనివెళ్లి, ఒకటి తర్వాత ఒకటిగా శత్రురక్షక దళములను చుట్టివేసినది. 500 మంది జర్మనులను హతమొనర్చినది. ఈ చర్యలలో ఒక సోవియటు దళము ముఖ్యప్రతిఘటనాకేంద్రముపై దెబ్బతీసి, నెదర్లాండ్సు, వాయవ్యరెజిమెంట్లకు చెందిన శత్రుపటాలములను చుట్టివేసినది ఈ ప్రాంతమున శత్రుస్థానములపై సోవియటు శతఘ్నులు తీవ్రంగా దెబ్బతీయుచున్నవి.

సెబాస్టపోలు రంగమున జర్మనులు పారిపోవుట

సెబాస్టపోలురంగమున పోరాటము జర్మనులు గట్టిగా రక్షణలు ఏర్పాటుచేసిన ఒక కొండప్రాంతంలో జరిగినవి. రెండు స్టటూములు (చిన్న సైనికజట్లు) శత్రుశ్రేణులు వెనుకకు చొరబడి, శత్రువక్క భాగములపై తీవ్రంగా తుపాకులు ప్రయోగించిరి. ఇంతలో సోవియటు వాయకుడు పెద్ద ఫిరంగులను కొండసమీపానికి చేర్చి, దగ్గరనుండి వాటిని ప్రయోగించెను. రెండు పరిశీలనాస్థానములను, ఆరు దుర్గస్థానములను నాశనంచేసెను. శతఘ్ని ప్రయోగి చాటున మరఫిరంగిదళములవారు శత్రుకందకాలసమీపమునకు ప్రాకి, కొన్నినిమిషాలలో నూరుమందికిపైగా జర్మనులను కాల్చివేసిరి

పడమటి రంగమున

పడమటి రంగమున శత్రురక్షణకు అమిత ముఖ్యమైన స్థానములు నాశనం చేయబడినవి. అక్కడనుండి జర్మనులు తొలగించబడిరి. అక్కడ ఒక యస్. యస్. రెజిమెంటు రెండు గ్రామాలను దిట్టమైన రక్షణలతో కాపాడుచుండెను. వాటిని, ఏమైనా సరే, రక్షించవలెనని వారికి ఆజ్ఞ ఇవ్వబడియుండెను.

అధికారప్రకటనలు

సోవియటు మిట్టమధ్యాహ్న ప్రకటనకు అనుబంధం ఇట్లు తెలిపినది:—

"స్టారయారస్సా ప్రాంతమున చుట్టివేయబడిన 16వ జర్మను సైన్యదళములకు సరఫరాలు చేరుట కష్టముగా నున్నది. వాటికి ఆహారం, మందుగుండు సామగ్రిని విమానములలో చేర్చుటకు జర్మనుఅధికార్లు ప్రయత్నించుచున్నారు. ఈ ప్రయత్నాలను మా వైమానికులు భగ్నం చేయుచున్నారు. ఇటీవల ఒకవిమాన నాశ్రయంలో కొన్ని శత్రువిమానములు సమకూర్చబడినట్లు తెలియగా, నాలుగయిదు డైవు బాంబర్లు వెళ్లి, 10 శత్రువిమానములను నాశనంచేసినవి. రెండు విమానఘ్న శతఘ్నులను, బాంబుల స్టోరునుకూడ నాశనంచేసినవి. ఆనాడే మరొక రమ్యన్ విమానజట్టు ఆకాశంలో సేలమీద 5 జర్మన్ బాంబర్లను నాశనం చేసినది.

లెనిన్‌గ్రాడు రంగమున జర్మనుల గట్టి స్థావరములు నాశన మొనర్చబడెను. 2 దినాల పోరాటంలో 1200 మంది జర్మనులు హతులైరి. జర్మన్ రెజిమెంట్లలో సంఖ్య తగ్గిపోతున్నది.

క్రిమియా డోనెట్టు ప్రాంతములలో, ఇజెమ్ పరస్సుకు ఆగ్నేయంగా తీవ్రయుద్ధం జరుగుచునే యున్నదని జర్మన్ ప్రకటన తెలిపినది.

మంగోలియను రిపబ్లికు రాయబారము

మాస్కో రంగమును సోవియటు సేనానిని చూచుట

మాస్కో, మార్చి 2:—

మంగోలియనుప్రజా రిపబ్లికు రాయబార మొకటి ఉపప్రధాని లూప్సను నాయకత్వమున మాస్కో రంగమునకువచ్చి, రమ్యను సేనానియైన జెనరల్ జూకోవుతో మాట్లాడెను. ప్రతినిధుల సందేశమునకు జూకోవు సేనాని జవాబిచ్చుచూ, మంగోలియను ప్రజలు ఎర్రసేనకుచేసిన సహాయానికి ధన్యవాదములర్పించెను. కష్టపడి పనిచేసేవారును, స్వార్థరహితులునైన మంగోలు ప్రజలు గొప్ప కార్యములను చేయగలరనిజూకోవు చెప్పెను. జర్మనులను ఓడించుట గురించి స్టాలిన్ ఇచ్చిన ఆజ్ఞ నిర్వహింపబడునని అతడు వాగ్దానం చేసెను.

ఫిలిప్పైన్సు:

బాటక్‌లో మెట్టచర్యలు జరుగలేదు

శత్రుబాంబర్ల దాడులు

వాషింగ్టను, మార్చి 2:—

ఫిలిప్పయిన్సు యుద్ధక్రమము గురించి సైన్యాధికారు లిట్లు ప్రకటించిరి:—

"గత 24 ఘంటలలో బాటక్ ద్వీపకల్పమునందు మెట్టచర్యలు ఇంచుమించుగా ఏమీ జరగలేదు. మనశ్రేణుల వెనుకభాగముఅక్కడక్కడ బాంబులను జపానువిమానములు వేసినవికాని అందువల్ల నష్టంకాలేదు. ఈదాడులలో పాల్గొన్న శత్రువిమానములందు వింతగుర్తులుగల రెండు ఇంజనుగల విమానములు మూడుఉండెను. అవి జపానువారు దాచియుంచుకొన్న జర్మను నిర్మిత విమానములై యుండవచ్చును. ఇతరప్రాంతాలలో విశేషములులేవు."

జపాను సైన్యాధికార ప్రకటన

టోకియో, మార్చి 2:—

జపాను సైన్యానికిచెందిన బాంబర్లు శనివారం ఆదివారంకూడ బాటన్ ద్వీపకల్పములో మెకార్థరుసేనాని సైన్యశ్రేణులవెనుకనున్న విమానఘ్న శతఘ్నిస్థావరములపై తీవ్రంగా దాడిజరిపినవి. ఆస్థావరములను మరుసుపరిచి, కొత్తగా చాటుచేసిరి.

సాలమాన్ లంకలపై జపాను విమానదాడి

మెల్బోర్న్, మార్చి 2:—

సాలమాన్ లంకలలో టులాగిపై ఒంటరి శత్రువిమానములు నేడు బాంబులు వేసినవి. కాని జవహాని లేదు.

క్రిస్మసు లంకలపై తొలిదాడి

టోకియో, మార్చి 2:—

ఇండియా మహాసముద్రంలో జావాకు దక్షిణంగా 300 మైళ్లలో నున్న క్రిస్మసు లంకపై జపాను నౌకాదళ బాంబర్లు తొలిసారి ఆదివారం మధ్యాహ్నం దాడి జరిపినవని జపాను వార్తాసంఘము తెలిపినది.

ఆడ్మిరలు హార్టుగారు

కైరో, మార్చి 2:—

నైరుతి పసిఫికులో మిత్రమండలి నావికాదళముల మాజీ సర్వసేనానిగా నుండిన ఆడ్మిరలు హార్టుగారు వాషింగ్టనువెళ్తూ మార్గమున కొన్నిరోజులుఆగి యిప్పుడక్కడనుండి బయల్దేరిరి. వారు కైరోలోనుండగా ఈజిప్టు ప్రధానిని నౌకాసైనిక ఉద్యోగులను కలుసుకొని మాట్లాడారు.

రంగూనుకై యుద్ధము

జపానుసేనలు సిటాంగునది దాటినవి

పెగూప్రాంతముల పోరాటము

బర్మా-చైనారోడ్డు మూసినట్లే

లండను, మార్చి 2:—

జపానుసేనలు బర్మాలో సిటాంగునదిదాటినట్లు రూఢిగా అధికారరీత్యా తెలిసినది. పెగూప్రాంతముల యుద్ధముజరుగుచున్నట్లు తెలియుచున్నది.

రంగూను, మార్చి 2:—

జెనరలు హెడ్‌క్వార్టర్సునుంచి యీ సాయంత్రం 6 గంటలకు చేసిన ప్రకటనలో సిటాంగురంగమున సైనికపరిస్థితిలో మార్పేమియునులేదనియు, సైమానిక దళములు శత్రువులు ముందుపట్టులోవున్న ప్రదేశములోని పట్టణముపై బాంబులు వేసిరనియు, బాంబులన్నియు ముఖ్యస్థానముపైబడి తమలక్ష్యపట్టినట్లును గలదు.

పెగుకు ఉత్తరముగా పెగువదికి తూర్పు ఒడ్డున మన గస్తీవిమానాలు శత్రువులను రెండు చిన్నఉజ్జీల సెగుర్కొనెను. కొంతమందిని ఖైదీలుగా పట్టుకొనిరి. కొందరిని చంపిరని సైనిక ప్రకటనలోగలదు.

సిటాంగునదీతీర యుద్ధం

రంగూను, మార్చి 2:—

సిటాంగు నదీతీర యుద్ధప్రదేశమువున్న ఆ. ప్రె. ప్రత్యేక విలేఖరి సిటాంగునదిని బ్రిటిషువారు దాటులో గుర్రాలు తోడ్పడిన విధమును ప్రశంసించెను. జపానీయులు సిటాంగునదిపై వంతెనను బ్రద్దలుచేయుటకు ముందు ఒక బ్రిటిషు ఆఫీసరు దానినిదాటి వేసివచ్చి గుర్రాలు అచట యేమిచేయలేని పరిస్థితి వచ్చేవరకు నదిమీదుగా వెనుకకుపోవటం లేదనెనని చెప్పిరి. జపాను సేనలు అధిక సంఖ్యాకముగ పైబడినకొలదియు అతిధైర్యంతో పోరాడిరి. చివరకు వెనుకకు తగ్గుటకు సిటాంగునదిని దాటునపుడును వెనకనుండి జపానీయులు బాంబులువేసి మరఫిరంగులను కొల్పి బాధించిరి. బ్రిటిషు ఆఫీసర్లు నదిని యీదలేనివారు నదిబద్దున కొంతదూరంపోయి ఒక బోటులో యెక్కి దాటిపోయిరి.

జపానుసేనలుటుఅంగూప్రాంతములగూడా సిటాంగునదిని దాటవచ్చును. ఇవ్వాళటు అంగూపై బాంబులదాడి యెక్కువగా జరిగెను. దీనినిబట్టి బర్మారోడ్డుపై భూమిమీద దాడివెడలుటకు జపానీయులు ప్రయత్నించుచున్నట్లు గాన్పించును. బర్మారోడు ప్రాంతములందు జపానుగస్తీదళములు ప్రవేశించినందువల్ల రంగూను, దిగువ బర్మాకు బాగా ఉపద్రవము గలదని తోచును. జపానుసేనలు తాయిలాండుకు వాయవ్యంగానూడా చేరియున్నందువలన దక్షిణ సాన్సెట్సుకుగూడా ఉపద్రవముగలదు. త్వరలోనే గ్రొత్త జపానుదాడి ప్రారంభంకావచ్చును.

బర్మా - చైనారోడ్డు

మాండలే, మార్చి 2:—

సిటాంగునది దిగువప్రాంతములలో తమలలో జపాను ఒత్తిడి యెక్కువగుటవలన బర్మా చైనారోడ్డు యిపుడు పూర్తిగా మూసివేసినట్లే యని. అ.ప్రె. ప్రత్యేక విలేఖరి వ్రాయుచున్నాడు. చైనాకు యితర రోడ్డున్నప్పటికిని అసలు రోడ్డు మూసివేయటం జపానుకు ముఖ్య విజయమనియే చెప్పవచ్చును.

టోకియో, మార్చి 2:—

బర్మా రంగంలోని ఆసాం విలేఖరి ఆ పత్రికకు వ్రాస్తూ బర్మారోడ్డు రక్షణకు చైనీయులు బర్మాలో అయిదుడివిజన సేనలనుంచినట్లు తెలుపుచున్నారు. మాండాలేలో 20 వేల సేనకుపైగా నున్నది. లాషియోలో ఒక డివిజనుకలదు. పగిహద్దు పొడుగునా బ్రిటిషు సేనలతోబాటు పోరాడుటకు మూడు డివిజన్లకుపైగా గలవు.

భారతీయుల అవస్థ

మాండలే, మార్చి 2:—

బర్మా అక్కడక్కడికి జపానుచేతులలో బడుతుండెటప్పటికి అక్కడనుండి ప్రాణాలరక్షించుకోటానికై బయలుదేరిన రక్షణార్థుల అవస్థ చెప్పనలవికాదని సిటాంగు యుద్ధరంగంలోనున్న ఆ. ప్రె. ప్రత్యేక విలేఖరి తెలుపుచున్నాడు. రైళ్లలో జనసమ్మర్దం యింతంతగాదు. ఇంజనుమీద బొగ్గుపెట్టుకొనేచోటగూడా జనముఎక్కిరి. రోడ్డుమీద జవంగంపలు బుట్టలు నెత్తిమీద పెట్టుకొని యుద్ధప్రదేశాన్ని తప్పుకొని పోతున్నారు. జపానీయులు ఆక్రమించిన స్థలానికి అయిదు మైళ్ళదూరంలో ఒకమైలు పొడుగున పోతున్న యెద్దులబండుమీద కడుపు తరుగుకొని పోయిరి. వాటిలో అయిదువేలమంది భారతీయులు గలరు. వాళ్లకుటుంబాలు ఆస్తిపాస్తులు అందులో ఉన్నయి. తలుపులు మూడు నెలలు పసిగుడ్డులతో పోరుచున్నారు. ఆరోడ మీదపిల్లలు శోకింతం కొటుతున్నారు వారల కేమి మూడనున్నదో తెలియదు గదా! మునిలివాళు 70 యేండ్ల పైబడ్డవారు సెమ్మదిగబల్లలో కూర్చున్నారు. వారి వాయకుడువచ్చి నన్ను సహాయమడిగాడు. నా కోరింది ఇండియాకుపోవటమెట్లాగనే. నేను వారికి చేయగలసహాయం చేసాను. వాళ్లంతా భారతమాతృదేశానికి యెటా చేరటమా అనే ఆతురతతోనే వున్నారు.

టెండరు నోటీసు

గుంటూరు మ్యునిసిపాలిటీ

ఈ క్రింద తెల్పినరోడ్లకు వాటర్ బౌండ్ మాకడం (Water Bound Macadam) అభివృద్ధిపనుల చేయుటకును, సిమెంటు కాంక్రీటువేయుటకును నిర్ణీతఫారములో సీల్డుటెండరులు ది 10—3—1942 సాయంత్రం 4 గంటలవరకును ఈక్రింద సంతకము చేసినవారిచే తీసికొనబడును.

1. (a) గుంటూరు మ్యునిసిపల్ హద్దులలోపల G. N. T. రోడ్డుకు అభివృద్ధిపనుల చేయుటకు—టెండరుడిపాజిటు రు 1500 లు.

(b) 1941-42 సంవత్సరమున గుంటూరు మ్యునిసిపల్ హద్దులలోపల G.N.T. రోడ్డు సంరక్షణకు—టెండరు డిపాజిటు రు. 550 లు.

పైరెంటికిని మొత్తము మైలేజి M 248/5-19 నుండి 249/4-110 వు.

2. బుడంపాడురోడ్డుకు సిమెంటు కాంక్రీటువేయుటకు - 2500 అడుగులు—టెండరు డిపాజిటు రు 700 లు.

ఇతరవివరములును టెండరుఫారములును రు 5 లు చెల్లించి మ్యునిసిపల్ ఇంజనీరు గారిదగ్గరనుంచి పొందవచ్చును.

మునిసిపల్ ఆఫీసు గుంటూరు ది 28-2-42 | (సం) కె రామకృష్ణయ్యచౌదరి, కమిషనరు.

రోజాపుష్పలేహ్యం

మధురమయినది. మలబద్ధము, అజీర్ణము, గర్భవాయువు, మూలవ్యాధి మొ॥ వాటిని హరించి కాలవిరేచనమును చక్కగా కలిగించును. 16 తులాడబ్బి రు 0-10-0 వి.పి. చార్జి రు 0-7-0

పి. శి. ఏ. అండు కంపెని, No. 2 ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

నోటీసులు

బెజవాడ డి॥ ము॥ కోర్టులో
Bsc. 722/1928 E. P. 809/1940

వాది:—యద్దనపూడి య

భారత సమస్యాపరిష్కారమునకు
చర్చిలు ప్రయత్నములు

ఆంధ్రపత్రిక

సర్ ఆర్చిబాల్డు వావెలు ఇండియా -
బర్మాప్రధాన సేనాని

సనాయాన పబ్లిక్సు

(1 వ పేజీ తరువాయి)

శెట్టిగారు, కాళహస్తి. 3. ముచ్చెలి వెంకయ్యశెట్టిగారు, కాళహస్తి. 4. కంకి పాటి కాంతమ్మగారు, కాళహస్తి.

రు 22-8-0 లు చొప్పున పొందినవారు.

1. శ్రీ రామవెంకట కృష్ణయ్యగారు, చిత్తూరు.

రు 18లు చొ॥న పొందినవారు

1. శ్రీరామ వెంకట కొండయ్యగారు, చిత్తూరు, 2. ఎ. శ్రీరాములునాయుడుగారు, చిత్తూరు.

కడప జిల్లా

100 రూ॥ చొ॥న పొందినవారు.

1. సి. లక్ష్మీనారాయణగారు, ఉప్పలూరు, 2. అట్ల చిన్నప్పరెడ్డిగారు, ఉప్పలూరు, 3. బి. పి. హెచ్. నారాయణప్పగారు, ఉప్పలూరు, 4. గొట్టిముక్కల వెంకట్రామయ్యగారు, కడప.

రు 90లు చొ॥న పొందినవారు

1. గోపవల్లి పక్కిరయ్యశెట్టిగారు, ఉప్పలూరు, రు 180 లు, 2. గోపవల్లి ఆదిరామయ్యశెట్టిగారు, ఉప్పలూరు, రు180లు, 3. బి. కృష్ణమాచార్యులుగారు, ఉప్పలూరు, 4. బి. భాష్యకారాచార్యులుగారు, ఉప్పలూరు, రు 270 లు.

రు 45 లు చొ॥న పొందినవారు

1. కర్ణాటి ఓబుళమ్మగారు, ఉప్పలూరు, 2. ఆర్. మైసూరు శెట్టిగారు, యర్రగుంట్ల, 3. బి. నుల్తానొ రెడ్డిగారు, ఉప్పలూరు.

విశాఖపట్నం జిల్లా

రు 116 ల చొప్పున పొందినవారు.

1. డాక్టరు బి. ఇ. ఎలీషాగారు, విశాఖపట్నం.

రు 90 లు చొ॥న పొందినవారు

1. ఆద్దంకి కామేశ్వరమ్మగారు విజయనగరం.

ఈ ప్రత్యేక బహుమానాలు 8-1-42 తేదీ నరకు రుసుమును రు 60 లను పంపిన వారికి మేము ప్రకటించిన ప్రకారం 116 రూ॥ లున్నూ 30 రూ॥లు పంపిన వారికి రు 50 లున్నూ, 3. బి. పి. హెచ్. నారాయణప్పగారు, ఉప్పలూరు, 4. గొట్టిముక్కల వెంకట్రామయ్యగారు, కడప.

రు 90లు చొ॥న పొందినవారు

1. గోపవల్లి పక్కిరయ్యశెట్టి గారు, ఉప్పలూరు, రు 180 లు, 2. గోపవల్లి ఆదిరామయ్యశెట్టిగారు, ఉప్పలూరు, రు180లు, 3. బి. కృష్ణమాచార్యులుగారు, ఉప్పలూరు, 4. బి. భాష్యకారాచార్యులుగారు, ఉప్పలూరు, రు 270 లు.

రు 45 లు చొ॥న పొందినవారు

1. కర్ణాటి ఓబుళమ్మగారు, ఉప్పలూరు, 2. ఆర్. మైసూరు శెట్టిగారు, యర్రగుంట్ల, 3. బి. నుల్తానొ రెడ్డిగారు, ఉప్పలూరు.

విశాఖపట్నం జిల్లా

రు 116 ల చొప్పున పొందినవారు.

1. డాక్టరు బి. ఇ. ఎలీషాగారు, విశాఖపట్నం.

రు 90 లు చొ॥న పొందినవారు

1. ఆద్దంకి కామేశ్వరమ్మగారు విజయనగరం.

ఈ ప్రత్యేక బహుమానాలు 8-1-42 తేదీ నరకు రుసుమును రు 60 లను పంపిన వారికి మేము ప్రకటించిన ప్రకారం 116 రూ॥ లున్నూ 30 రూ॥లు పంపిన వారికి రు 50 లున్నూ, రు 20 లను పంపినవారికి 29 రు లున్నూ, రు 15 లను పంపినవారికి రు 22-8-0 లు చొ॥ న యివ్వబడును. మరియు 25-1-42 తేదీలోగా రు 60 లను పంపిన వారికి రు 100 లున్నూ, రు 30 లను పంపిన వారికి రు 50 లున్నూ, రు 20 లను పంపిన వారికి రు 25 లున్నూ, రు 15 లను పంపిన వారికి రు 18 ల చొ॥ ననూ యివ్వబడును. ఆ తర్వాత పంపినవారికి రు 60 1 కి రు 90 లును, రు 30 కి 45 రు లు ను, రు 20 కి రు 22-8-0 యున్నూ, రు 15 కి 18 లు చొ॥ న పంచబడును.

☞ మిగత 1, 2, 3 తరగతులలో గెలుపొందిన బహుమానాలు వారివారి చేర్లతో అచ్చువేయబడిన ప్రైజు లిస్టును పంపినాము. అందులో చూడుడు, మావలన జవాబులను పొందుటకు ఉత్తరములను వ్రాయువారు 0-1-3 స్టాంపులను పంపవలెను. లేనియెడల జవాబు లివ్వబడవు.

గమనిక:—బరంపురం "పదసమస్యాబోధిని" సంపాదకులపైన క్రిమినల్ డిఫమేషన్ చార్జి నెం 499 ఐ. పి. సి క్రింద సబ్‌కలెక్టరువారి కోర్టులో పెట్టబడినది. ది 13-3-42 తేదీకి వాయిదా వేయడమైనది. మా కేవివరములు కావలసియున్న, మాకే వ్రాయుడు.

ప్రొప్రైటర్సు:—
సనాయాన పబ్లిక్సు,
(రిజిష్టర్డు), రాజమండ్రి.

వెండి బంగారు ధరలు

చెన్నపురి, మార్చి 3:—12-30 గంటలకు

సవరను	1-3 (లోకుధర)	39-2-0
సవరను	1-3 (చిల్లరధర)	39-4-0
మింటుబార్ గోల్డు తులా	1-3 (రెడి)	50-14-0
,, ,,	(వా)	51-0-0
గోల్డుయూనా తులము	1-3	50-5-0
సిమెంటెడ్ తులము	1-3-3 (రెడి)	81-8-0
వెండి ,,	(వాయి)	72-0-0
వెండి తులం	1-3	0-13-0

శత్రువుపై దెబ్బతీయుట కిదే తరుణము

సైన్యమంతటిని ఖండములోనే ఉంచుట ప్రయోజనకరంకాదు

అమెరికా మీద శత్రువిమాన దాడులు జరుగవచ్చునను హెచ్చరిక

వాషింగ్టన్, మార్చి 2:—

అమెరికా మీద కొన్ని శత్రువిమాన దాడులు తప్పక నిరీక్షించాలనే హెచ్చరికను అమెరికా చీఫ్ ఆఫ్ స్టాఫ్ జనరలుజార్జి సి. మార్షల్‌గారు ఒకలేఖలో దెలిపిరి. అమెరికా సెనేటుసభ యీవారం 3276 కోట్లు 30 లక్షల డాలర్ల సైనిక వ్యయంబిల్లును చర్చించినసమయమున యీ లేఖ సెనెటరు ఆస్టిన్‌గారిచే చదువబడెను.

అమెరికాలోని సైన్యమును బయటపంపకుండాచేయుటకు అపుడపుడు శత్రువిమాన దాడులు, కొన్నిసమయములందు జలాంతర్గాములకోస్తాపై సుండ్లు ప్రేల్చుటయు కూడా సంభవించవచ్చునని ఆ లేఖలో సేనాని దెలిపెను. రక్షించుకోవలసిన స్థలాలసంఖ్య అమెరికాలోనే అత్యంతముగా హెచ్చుచున్నదని దెలుపుతూ, అయిననూ మనసేనలన్నిటిని అమెరికాలోనే ఊరకయుంచుట ప్రయోజనకరముగా నుండదని యూ పెద్ద ఎత్తున శత్రువుపై విజృంభించి దెబ్బదీయుట ముఖ్యమని యీ సేనాని లేఖలో దెలిపెను.

బ్రిటిషు పత్రికల సలహా

లండన్, మార్చి 2:—

లండను టైమ్సుపత్రిక సంపాదకీయములో ఇట్లు వ్రాసినది:—

జపానువారి మార్షల్ దీవులపై ఇటీవల జపాను యుద్ధనావలు దెబ్బతీయుట, డచ్ ఈస్టిండీసు నౌకాయుద్ధములో అమెరికనులు పాల్గొనుట చూడగా అమెరికను నౌకాదళము సామాన్యమైనది కాదనియు, శత్రువు తృణీకరించుటకు వీలులేదనియు బోధపడగలదు. ప్రస్తుతము ప్రపంచములో అన్నిచోట్లను మిత్రమండలివారు శత్రుదాడులకు కాచుకొనియున్నారేగాని తమంతట తామే శత్రు ప్రదేశములపైదుడయాత్ర సాగించి శత్రువును నెఱసిపడజేయుటలేదు. ప్రస్తుత మట్టి శక్తిలేని మాట వాస్తవమే. కాని అట్టి శక్తి పూర్తిగా చేకూరువరకు ఊరకుండుటకు బదులు అవకాశము చిక్కినప్పుడెల్ల శత్రువు ప్రదేశములపై దూకుటపద్ధుర్తులుకావలెను. ఇది బ్రిటిషు ప్రజల అమెరికను ప్రజల ఏకగ్రీవముగుర్తిక.

'డెయిలీ టెలిగ్రాఫ్' కూడా సంపాదకీయములో ఇట్లే వ్రాయుచున్నది:—

"కేవలము స్వరక్షణ ప్రయత్నములో నుండక శత్రువు ఉన్న స్థలములలోనికి చొచ్చుకొని పోవలెనని వెండల్ విల్కీ గారు హితవొసగిరి. జావాయుద్ధములో శత్రువుకు విశేష మగు నష్టము కలిగినది. మిత్రమండలికి అచ్చట ఉన్న యుద్ధనావల సంఖ్యనుబట్టి చూచిన, వాటికి ఏర్పడిన నష్టము గొప్పదనియే చెప్పవలెను. మిత్రమండలియుద్ధనావలు ఎంతపండ్లిబిరుపుతో పనిచేసినను శత్రుసేనలు జావాలో దిగుట తప్పలేదు.

అమెరికన్ జలాంతర్గాములు జపానుకోస్తాదగ్గర పనిచేయుచుండుట చాలా ప్రోత్సాహకరము. జపానును అడుగంటించుటకు అమెరికాసంయుక్తరాష్ట్రములు కృత నిశ్చయమైయున్నదని దీనినిబట్టి గట్టిగా చెప్పవచ్చును.

స్వతంత్రప్రాన్సుప్రభుత్వ అధికారం

అమెరికాప్రభుత్వపుఅంగీకారం

లండను, మార్చి 2:—

ఫసిఫికులోని స్వతంత్ర ఫ్రెంచి దీవులపై ఫ్రీ ఫ్రెంచి జాతీయ సంఘానికిగల అధికారమును అమెరికను ప్రభుత్వము అంగీకరించినట్లు న్యూ కాలెడోనియాలోని అమెరికను కాన్సులు జనరలుడును, అచ్చటి ఫ్రెంచి గవర్నరుకును మధ్య జరిగిన ఉత్తరప్రత్యుత్తరాల మూలమున నిర్ధారణ గావింపబడెను.

అమెరికనునైన్య విభాగం

అధ్యక్షుని ఉత్తరవు

వాషింగటన్, మార్చి 2:—

అమెరికను సైన్యమును ముఖ్యమైనమూడు శాఖలక్రింద అనగా పెట్టదళము, వైమానికదళము, నష్టయిశాఖలక్రింద వేరుపరుచుటకు రూజువెల్టు అధ్యక్షుడు ఉత్తరవుచేసి యున్నాడు. ప్రతిశాఖ ఒక ఉద్యోగిక్రింద నుండును. దేశరక్షణకు అవసరమని యుద్ధకార్యదర్శి తలిస్తే ఒకర్నిన్ శాఖలుకూడా నియమింపబడుటకు యీ ఉత్తరవులో అధికారం కలదు. మార్చి 9 నుండి యీ ఉత్తరవు అమలులో వచ్చును.

ఆంజాకు ప్రదేశరక్షణ

మిత్రమండలి యుద్ధతంత్ర నిర్ణయము

వాషింగుటను లండను నిర్ణయముల కెదురు చూచుచుండుట

మెల్బోర్నను, మార్చి 2 —

ఆంజాకు ప్రదేశములో యుద్ధమును నడుపుటనుగూర్చి ఒక మహాయోధమును ఆలోచించుటకై మిత్రమండలి దేశము లాక ఒడంబడికకు వచ్చినట్లు హెరాల్డు రాజకీయవిలేఖరి వ్రాయుచున్నాడు. ఈ ఒడంబడిక ప్రకారము యీ యుద్ధము లో ఆంజాకుప్రదేశ ముఖ్యాధికారులతో నెప్పటికప్పుడు సంప్రతింపులను జేయుటకు సంపూర్ణావకాశము లిచ్చుచు కొన్నిమార్పులు చేయబడినవి.

యుద్ధ సమాలోచనవర్గ విస్తరణతో ఆస్ట్రేలియా ప్రభుత్వమునకు తృప్తికలిగెను. ఈ వర్గము స్థిరము గావచ్చును. నిర్ణయములరహస్యమగానున్నను ఆ ఒడంబడికయు, యుద్ధ సమాలోచక వర్గ సభ్యులను సంపూర్ణ సహకారముతో జపానీయులను నిరోధించుటకు తగిన నిర్మాణము చేయబడినట్లు యెంచబడినది. ఆస్ట్రేలియా సమస్యల నీ వర్గము గుర్తించినది. ఈ సమాలోచక వర్గము కాన్‌బరాలో బుధవారం సమావేశమగును. అప్పటికి వాషింగ్టనునుండియు, లండను నుండియు ప్రత్యుత్తరములు రావచ్చును. ఈ లోగా సమాలోచనలను జరుపుచుందురు.

న్యూజిలెండు వైఖరి

వెల్లింగ్టను, మార్చి 2:—

ఆస్ట్రేలియా న్యూజిలెండు దేశముల విషయములో సాధ్యమైనంతవరకు పసిఫికు కార్యక్రమము ఫలవంతముగ నుండునటుల జేయుటకే చర్చలు జరుగుచున్నట్లు ప్రధాన మంత్రి ఫ్రేజరుగారు చెప్పిరి. ఫ్రేజరుగారు కామనెల్తు అడ్వైజరీ వాట్‌కాన్సిలు సమావేశముపై వ్యాఖ్యజేయుచు నటుల జెప్పిరి. ఈ సమావేశమునకు న్యూజీలెండు ప్రతినిధులు గాడురికనుగారు, కోట్సుగారు వెడలిరి. వారు రుభయులును యెప్పటికప్పుడు న్యూజీలెండు యుద్ధమంత్రివర్గముతో సంప్రతించుచుండిరి.

చైనాయుద్ధం

జపానీయదాడులు, సైన్యంద్రింపు యత్నములు భగ్నమయినవి

చంకింగు, మార్చి 2:—

నిన్నరాత్రి అధికార వార్తాసంఘం నెలకరచిన చైనీయ సైన్యాధికార ప్రకటనలో వాయవ్య చైనాలో సెంట్రల్ జెక్యాను రాష్ట్రంలో టాన్సీపై జపానీయదాడి బుధవారం సాయంత్రం నాలుగుగంటలకు తిరుగగొట్టబడెనని తెలుపబడినది. బుధవారం ఉదయం శత్రువు వేయిమందికిపైగా సైనికులను యుద్ధంలో కూకించెను. ప్రతిచోట చైనీయులు ప్రతిఘటించిరి. ఒక బలిష్ఠమైన చైనీయదళము శత్రు వాహినులను అటకాయించ గలిగినది. అనేక ఘంటలసేపు తీవ్రమైనయుద్ధం జరిగిన తర్వాత, శత్రువు నూరుగురుపైగా జనష్టం పొంది, మిగిలినవారు స్వస్థానానికి పారిపోయిరి.

జెకియాంగు రాష్ట్రం తూర్పున సియాంగ్సా ఆఖాతం యొక్క దక్షిణ కోస్తాలో మూడుయుద్ధనావల రక్షణక్రింది జపానీయ సేన చిన్న లాంచీలలో దిగడానికి యత్నించినది. ఆయత్నమును చైనీయులు భగ్నమొనర్చిరి.

స్వీయాన్ రాష్ట్రం పడమటి భాగమున జపానీయులు సాంసియన్ వద్ద సైబుతిగా మోటారు లారీలలో ముందుకు సాగిరి. చైనీయులు వారి గమనాన్ని మొండి పట్టుదలతో ప్రతిఘటించుచున్నారు.

షాంగైలోని బ్రిటిషు అమెరికను సొత్తులు

చంకింగు, మార్చి 2:—

జపానువారు ఆక్రమించిన చైనాలోని బ్రిటిషు, అమెరికను సొత్తులన్నింటినీ, షాంగైలో అన్నిరకాల ఫాక్టరీలు 51 తో సహా, మిషిఫిక్ యుద్ధప్రారంభం తర్వాత జపానీయులు స్వాధీనపరచుకొన్నారని చేకియాన్, ఘూకియాను నుండి ఇక్కడికి వార్తలు వచ్చినవని రాయిటరు విలేఖరి తెలుపుచున్నాడు.

షాంగైలో స్వాధీనపరచుకొన్న వాటిలో దూదిమిల్లులు, రసాయన యంత్రములు, తోళ్ల ఫ్యాక్టరీలు, అగ్గిపుల్లల ఫాక్టరీలు, కర్రల కంపెనీలు, విద్యుచ్ఛక్తి కర్మాగారములు గల ఉన్నవి. వివిధనగరములలో నేవులలో పని చేయుచుండిన 116 మంది బ్రిటిషు, 29 మంది అమెరికనధ్రవ్యమ్ము ఉద్యోగులను జపానీయులు బిరరపు చేసి, కొందరిని నిర్బంధమునందుంచినారు. వారికి బ్రిటిషులు జపానీయులను నియమించినారు.

గవర్నమెంటు సెక్యూరిటీలు

ధరల కనిష్ట పరిమాణము నిర్ణయింపబడుట

న్యూఢిల్లీ, మార్చి 2:—

గవర్నమెంటు సెక్యూరిటీలలో యీక్రింది కనీసపు ధరలకంటె తక్కువగా లావాదేవీలు జరుగరాదని యీవారాళ ప్రత్యేక గెజటులో దేశరక్షణనిబంధనలక్రింద ప్రచురింపబడిన నొక వుత్తరువు విధిస్తున్నది.

4% ఋణము 1943	రూ 101-12-0
5% అదాయపన్నులేని ఋణం 1945-55	104-0-0
3% డిఫెన్సు బాండు	97-4-0
3½% ఋణం 1947-50	97-4-0
2¾% ఋణం 1948-52	93-0-0
4% ఋణం 1948-53	102-0-0
3% ఋణం 1949-52	95-0-0
4½% ఋణం 1950-55	106-0-0
3% ఋణం 1951-54	94-0-0
3½% ఋణం 1954-59	98-0-0
4½% ఋణం 1955-60	107-8-0
4½% ఋణం 1958-68	108-0-0
4% ఋణం 1960-70	108-0-0
3% ఋణం 1963-65	88-8-0
3% రూపాయపత్రం	75-0-0
3½% రూపాయపత్రం	87-0-0

(ఆ. ప్రె)

"బర్మాదినము"

వచ్చేఆదివారం చంకింగులో జరుగును

చంకింగు, మార్చి 2:—

చైనా - బర్మీసు విజ్ఞానసంఘము వారి సూచనప్రకారము వచ్చేఆదివారం "బర్మా దినము"గ పాలించబడును. బర్మా ప్రజలయొక్కయు, యుద్ధములో పాల్గొనుచున్న సేవలయొక్కయు ధృతిని బలపరచుటకు ఇది ఉద్దేశింపబడినది. ఆనాడు బహిరంగసభలు, రేడియోప్రసంగాలు, బర్మా ప్రజలకు గవర్నరుకు సానుభూతి, జపానుపై యుద్ధం సాగించు పట్టుదల దేశములు పంపుట ఆనాటి కార్యక్రమములోనున్నవి. బర్మా వారికి చైనావారు సర్వవిధాల సహాయపడెదరని తెలుపబడును.

అజదు ముస్లింపార్టీ సభ

తీర్మానములు బ్రిటిష్ ప్రభుత్వమునకు తెలుపబడుట

ఢిల్లీ, మార్చి 2:—

మొన్నటినుంచి ఢిల్లీలో అజదు ముస్లిం పార్టీవారి సభలు మూడురోజులు జరిగాయి. ఈవారాళ సాయంకాలముతో సభలు ముగిశాయి. సింధు ప్రధానమంత్రి ఖానుబహదరు అల్లాబక్సు బెంగాలు ప్రధానమంత్రి ఫజలులు హకుగారుమూడా యీ సభలలో పాల్గొన్నారు.

డిటనసుల నందరిని యే మరతులు లేకుండ వెంటనే వదలివేయవలెను. ఇండియాలో ముస్లిములందరు తమ జాతీయ జీవనమును నిలుపవెట్టుకొనుటకు ప్రస్తుత సమయంలో యేకీభవించి పనులుచేయవలెను. అనే తీర్మానములు నేటి సభలో ఆమోదించబడెను. ఈపార్టీ వారిసభలలో యిప్పుడు ఆమోదించబడిన తీర్మానములను వీరు బ్రిటను ప్రధానమంత్రి చర్చిలుగారికిన్నీ ఇండియా మంత్రి అమెరీగారికిన్నీ లార్డుక్రిప్సుగారికిన్నీ కాబోవు ప్రభువుకున్నూ సోవియేనేనుగారికిన్నీ పంపారని తెలిసింది.

అజదు ముస్లింపార్టీ సభలలో పాల్గొనుటకు ఢిల్లీకివచ్చిన ఫజులులు హకుగారు కలకత్తాకున్నూ అల్లాబక్షుగారు కరాచికిన్నీ యీవారాళ సాయంత్రం బయలుదేరి వెళ్లారు.

క్రొత్త డిఫెన్సురూలు

న్యూఢిల్లీ, మార్చి 3:—

ఏదైనా ఒకఆస్తి నాశము చేయబడి నిరుపయోగము చేయబడినట్లు తెలిసిగాని, అటువంటి దనినమ్మటానికి కారణముండగా గాని యెవరైనా దురుద్దేశంతో తీసుకున్నా, ఉంచుకున్నా, దాన్ని దాచిపెట్టటంలో, అమ్మటంలో, యితరుల కిప్పించడంలో యేమాత్రం సహాయం చేసినా యేడేండ్లవరకు శైదు, లేదా జరిమానా, లేదా రెండున్నూ విధించవచ్చని క్రొత్త ఇండియా డిఫెన్సురూలు చేడు ప్రకటించబడినది.

ఉద్యోగులకు అడ్వాన్సులు

మదరాసు ప్రభుత్వ ప్రకటన

కుటుంబాలను పంపుటకు రూ॥ 50 ల వరకు యివ్వబడును

నగరము వెలుపల నివాసముల నిర్మాణము

మదరాసు, మార్చి 3:—

ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించుచున్నారు:

మదరాసు నగరముపై శత్రుదాడివచ్చినచో ప్రభుత్వం కొలువులోనున్న, అత్యవసరమగు సర్వీసులలోనున్న దినవ ఉద్యోగులు, పనివారు పనివిడిచి వెడలిపోకుండుటకై, వారి కొరకు మదరాసునగరము వెలుపల చేరువలో కొన్ని నివాసములు కట్టుటకు వెంటనే ఉత్తరువు చేసిరి. అక్కడనుండదలచినవారి కుటుంబాలకు గూడ అందు తగుపదుపాయము లుండును. ఈ నివాసములు రైల్వేస్టేషనులకు వీలయినంతచేరువలో కట్టబడును. అందువలన రాకపోకలకు సదుపాయముగనుండును. శత్రుదాడివచ్చినచో యీ వుద్యోగులు, సైనిక ఆకర్షణ స్థానములకు వీలయినంత దూరములోఉండునట్లు పదుపాయం చేయుటకు యీ నివాసములు కట్టబడుచున్నవి.

అడ్వాన్సులు

ఈ నివాసములు ఎవరికి ఉద్దేశింపబడినవో వారు తమ కుటుంబాలను స్వగ్రామములకు దూరంగా నున్న జిల్లాలో భాగములకు పంపుటకు యిష్టపడుదురని గుర్తించి అందుకొరకైవారికి ప్రభుత్వంవారు ద్రవ్యం అడ్వాన్సుగా యిచ్చుటకు నిశ్చయించిరి. నానగజి పెడు వుద్యోగులందరికి గజి పెడు పనులలో తాత్కాలికంగా పనిచేయుచున్నవారికిగూడ ఈఅడ్వాంసులు ఒసంగబడును. మదరాసు, విశాఖపట్నం, కాకినాడ, కొచిను నగరములందున్న ఉద్యోగులకు ఒకనెల జీతంగాని, రూ 50 లు గాని, ఏది తక్కువైతే అది అడ్వాన్సుగా ఒసంగబడును. వడ్డీ వుండదు. అవసరంవచ్చినపుడు యీ ఉత్తరువు యితర చోట్లకు గూడ వర్తింపజేయబడును. ఈ సొమ్ము వాపసు పుచ్చుకోడం నాలుగోనెల నుండి ప్రారంభమయి తొమ్మిదిమాసాల వాయిదాపై పూర్తిగ వసూలుచేయబడును. ఈ అడ్వాన్సు పుచ్చుకొని కుటుంబాన్ని పంపకుండావుండే ఉద్యోగిపై చర్య గైకొనబడును, జనవరి 1 వ తేదీ తరువాతి కుటుంబాలను పంపినవారందరు యీ అడ్వాన్సు గైకొన అర్హులు.

వెడలిపోవలసిన అవసరం లేదు

అయినను, మదరాసునుండి ప్రజలు వెడలిపోవలసిన అవసరం యిప్పటికిని లేదనీ ప్రభుత్వంవారు తెలుపుచున్నారు. ఉద్యోగులు ఆందోళన చెందకుండుటకు మాత్రమే యీ అడ్వాన్సులు యిచ్చుటకు నిశ్చయించిరి.

మదరాసు సదరను మహారటా రైల్వేఅధికారులు తమ సిబ్బందికి ఒకనెల జీతం గాని రూ 100 లు గాని, ఏది తక్కువైతే అది అడ్వాన్సుగా యిచ్చి, రైలు ప్యాసులు అదనంగా యిచ్చిరి. కాని మదరాసు పోర్టుసు ఏరియాలో నివాసమున్న వారందరికీ కాక, సైదాపేట ప్రాతిమాంబకం మున్నగు కొన్ని స్థలములలో నున్నవారికి యీ సౌకర్యము మినహాయించిరి.

మోటారు డ్రైవరుల రిజిస్ట్రేషను

మదరాసు, ఫిబ్రవరి 28: —

మదరాసు ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించు చున్నారు:—

1942 మోటారులబాన్లు (డ్రైవరుల) ఆర్డినెన్సు ప్రకారం నిబంధనలను నేడుప్రభుత్వంవారు ప్రకటించిరి. ఈ సందర్భమున ప్రభుత్వంవారు ఏరకము మోటారుబండ్లనైనా నడిపించే ఉద్యోగమునందున్న డ్రైవరులందరికిని ఆ వుద్యోగమునకు అలవాటుపడి ప్రస్తుతం పనిలేకుండా వున్నవాగందరు మార్చి 7 వ తేదీలోగా తామ వుద్యోగమునందున్న జిల్లా లేక నివసించు జిల్లాలోని లైసెన్సుయిచ్చే అధికారికి (రోడ్ ట్రాఫికు బోర్డు కార్యదర్శికి) యీ దినవ వివరములను తెలియజేయవలెనని సలహా చేయుచున్నారు:—

పేరు, ప్రస్తుత పెనిలాసం, డ్రైవింగు లైసెన్సు నెంబరుంటే అది, 1942 జనవరి 1 నరికి తనవయస్సు, వ్యాపారవివరము, వృత్తి, ఉద్యోగం, యిపుడు నిరుద్యోగి అయితే ప్రాతఉద్యోగం ఎక్కడో అది; 1939 మోటారుబాన్లుచట్టం 8 సెక్షను ప్రకారం జారీచేయబడిన లైసెన్సు వివరములు: (1) ఎటువంటి బండినడుపుటకు అర్హతగలదు (2) తీతం ఉద్యోగిగ నడుపుటకు అధికారమివ్వబడినదా (3) పట్టికు సర్వీసుబండి నడుపుటకు అర్హతకలదా?

ఉచితము! ఉచితము! ఉచితము!



ఆరుషాట్ల రివాల్వర్లు

లైసెన్సు అవసరములేదు. ఆటోమాటిక్ రిపీటర్.

దొంగలను, అడవిమృగములను భయపెట్టుటకు ఈ ఆటోమాటిక్ రిపీటర్ వినియోగపడును. ఎట్టి ప్రయాసలేకయే ఆరుసుండ్లు ప్రేలును. అసలు రివాల్వరుగూదిరి పెద్ద ధ్వనియగును. ప్రేల్చినప్పుడు నిప్పురవ్వలు కన్పించును. అడవిమృగములను, పక్షులను బెదరగొట్టుట కివి ఉపయోగపడును. అవసర సమయములకుగాను ప్రతి ఇంటిలో నిది యుండవలెను. నెం. 7777 ఖరీదు రు 4-8-0, 35 గుండ్లు ఉచితము. నెం 8888 రు 5-13-0, 45 గుండ్లు ఉచితము. నెం. 9999 రు 6-12-0, 55 గుండ్లు ఉచితము. అదనము వెయ్యి గుండ్లు రు 3/- బెల్టుతోగూడ కేసు రు 0-12-0. నూనె రు 1-12-0. పోస్టేజి ప్రత్యేకము.

ఉచితము:—ప్రతి పిస్తోలుతోను మా లండన్‌న్యూగోల్డు 1 గులను, ఒక ఫాన్సీ "మ్యూట్" రిస్టువాచ్ ఉచితముగా యొసంగబడును. 2 పిస్తోళ్లు ఒకేసారి కొనువారికి 3 ఫాన్సీ "మ్యూట్" రిస్టువాచీలు, 3 తు. లండన్‌న్యూగోల్డు పోస్టేజి ఖర్చు లేకయే పంపబడును. (L-2-2/85)

LONDON COMMERCIAL COMPANY,
Post Box No. 165 (A. P. M.)
LAHORE (INDIA).

అసమానమైన



సోల్ ఏజంట్లు:—
ఆనంద బ్రదర్సు,
9, సెకండుస్ట్రీట్,
గోపాలపురము, కెథెడ్రల్ పోస్టు, మదరాసు.

విశాఖపట్నంజిల్లాబోర్డు

శ్రీ అల్లుజోగినాయుడుగారు అధ్యక్షుడుగా ఎన్నుకోబడిరి

విశాఖపట్నం, మార్చి 2:—

అధ్యక్షుని ఎన్నికలకుగాను ప్రత్యేకముగా సమావేశపరుపబడిన విశాఖపట్నం జిల్లాబోర్డుసభలో కాంగ్రెసుపార్టీ సభ్యుడు శ్రీ అల్లుజోగినాయుడు ఎం. ఎల్. ఏ. గారు అధ్యక్షుడుగా ఎన్నుకోబడి తరువాత చార్జిపుచ్చుకొనిరి.

ఈ సభకు ఉపాధ్యక్షులు శ్రీకోటగిరి సీతారామస్వామిగారు అధ్యక్షతవహించిరి. (స్వ. వి.)

శ్రీ స్వామిబాబుగారు రాష్ట్రసంఘానికి తంతి ఇవ్వలేదు

విశాఖపట్నం, మార్చి 2:—

28-2-1942 తేదీ ఆంధ్రపత్రికలో విశాఖపట్నం జిల్లాబోర్డును గురించిన వార్తలలో అధ్యక్షుని యెన్నిక ఆపుచేయుంచవలెనని శ్రీ స్వామిబాబుగారు రాష్ట్రకాంగ్రెసు సంఘమువారిని కోరుచూ ఒకతంతి నిచ్చినట్లు వారిసంగతి పొరబాటు. ఈతంతిని కొందరు కాంగ్రెసుపక్షసభ్యు లిచ్చిరి. శ్రీ స్వామిబాబుగారివ్వలేదు. (స్వ. వి.)

గవర్నరు సందర్శనవలు

మదరాసు, మార్చి 3:—

మదరాసు గవర్నరుగారు నేడుదయం కోటలో డి॥ బి॥ గోపతి నారాయణస్వామి చెట్టిగారు, స్టీవర్టు ఐ. సి. ఎస్. రిటర్నుబోర్డు సభ్యులు, సర్జను జనరలు, మదరాసు మెయిలు సంపాదకులు ఎ. ఎ. పౌల్సు, కొలాలంపూరు బారిష్టరు రమణిగార్లకు దర్శనమిచ్చిరి.

ప్రకటనలు

గుంటూరు జిల్లా, ఒంగోలు తాలూకా, చీమకుర్తి గ్రామ కాపురస్తులున్నూ, మా కంపెనీ నెం. 17340 రు గల పట్టాదారున్నూ అయిన శ్రీ గట్టుపల్లి సుబ్బారావుగారు, తమ కొసగబడిన పట్టా ఎచ్చటనో పోయినదనియు, అందు పమూప్లికేట్ పట్టా యివ్వవలసినదిగా కోరియుండిరి. అందు వల్ల యీ తేదీ లగాయతు నెల రోజులలోగా ఎవరున్నూ ఎట్టి ఆక్షేపణలు తెలియజేయని యెడల, డూప్లికేట్ పట్టా వారికి జారీచేయబడును. ఇట్లు,

మచిలీపట్నం, తి 3-3-42. } సం ధూ. సుబ్రహ్మణ్యం, సహాయ కార్యదర్శి
ది ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

ఇందుమూలముగా తెలియజేయునది

దేవనగా గుంటూరుజిల్లా రేపల్లెతాలూకా ఉప్పూడి గ్రామం తాలూకు డి॥ నె॥ 388/1 యు 1-55 ట్లులో తూర్పుఖండం యు 1-11 ట్లు శేరి మాగాని, డి॥ నె॥ 408 3 లెటరు యు 10-90 ట్లులో మధ్యఖండం రు. 3-9-6 శిస్తు గల యు. 0.60 ట్లు యీనాం మాగాని జువ్వల యు 1-71 ట్లు మాగాని భూమిని నా విభక్త అన్నగారైన చావలి వెంకటపూర్ణయ్యగారు తన కుటుంబ రుణముల తీర్మానం నిమిత్తం రు. 1000 లకు (పదివందల రూపాయలు) ప్రతిఫలనుకు 1932 సంవత్సరములో నాకు విక్రయించుటకు ఖరారుపడి యావత్తు క్రయధనమున్నూ నావల్ల తన బాకీకార్లకు ప్రతిఫలము వెయ్యి రూపాయలు పూర్తిగా యిప్పించి బాకీలు కర్దుపరపించుకుని, భూమిని నాకు స్వాధీనపరచి యున్నారు. ఆ తదాది సదరు భూమి నా హక్కు భుక్తములలోనే వుండి సర్కారు శిస్తులు వగైరాలు నేనే చెల్లించుకుంటూ భూమిని కవులకు యిచ్చుకుని అనుభవించుచున్నాను. యిప్పుడు సదరు వెంకట పూర్ణయ్యగారు నన్ను నష్టపెట్టవలెనని దుష్ట తలంపుతో యీ భూమిని తిరిగి యితరులకు విక్రయించుటకు ప్రయత్నించుచున్నట్లు నాకు తెలియవచ్చినది. అట్టి క్రయము యెవరు పొందినను లాభిలేదు. అది చెల్లనేరదు.

తెనాలి, 2-3-42. } చావలి నాగేశ్వరరావు,

నెల్లూరు గరుడోత్సవము

నెల్లూరు, మార్చి 3:—

నేడు నెల్లూరు రంగనాథస్వామి గరుడోత్సవము నవాబుపేటలోని మసీదు ప్రక్కగా మేళతాళములతో శాంతముగ జరిగినది. జిల్లామేజస్ట్రేటు సూపరింటెండెంటు వెంటనుండి ఎట్టి అల్లరి జరుగలేదు.

రేపు నెల్లూరుబజారులో నుండా ఉత్సవము జరుగుటకు యింకో లైసెన్సు యీయబడినది. (స్వ. వి.)

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7,